జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 సంపుటి : 01 సంచిక :239 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ; సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 ; చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర ప. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు
# ఓ ఆణిముత్యం

- కొడుకును కాపాడుకునే ఆరాటంలో డీఎస్సీ స్కామ్‌ను నిర్వీర్యం
- తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు.. పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కు
- మీడియా సమావేశంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**తాడేపల్లి**

చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డీఎస్సీ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. డీఎస్సీ స్కామ్‌ను దగ్గరుండి నిర్వీర్యం చేస్తున్నారని, కొడుకును కాపాడుకోవాలనే ఆరాటంలో చంద్రబాబు ఉన్నారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ వ్యవస్థలపై నమ్మకం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి స్కామ్‌ల వల్లే కాక్రోచ్‌లు (కాక్రోచ్ జనతా పార్టీ.. జెన్ జీ ఉద్యమాన్ని - మిగతా3లో

# ఫలితాలు కన్పించాలి



- నాకు వాస్తవ నివేదికలు కావాలి
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక - మిగతా3లో




## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం



- అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన
- మత్స్యకారులకు హెచ్చరిక
- ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడి

**అమరావతి**

ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ - మిగతా3లో

## అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి



- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది



## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన 'ఓషన్ మెలోడీ' నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

## ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం
# గ్రీన్ సిగ్నల్

- అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- దక్షిణాదిలో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ఊపింది
- ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీ , తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు మేలు కలుగజేస్తుంది
- రూ.10 వేల 21 కోట్ల అంచనా వ్యయంతో పట్టాలెక్కనుంది



**అమరావతి**

రైళ్ల రద్దీకి ఇక చెక్. సరుకు రవాణాలో సరికొత్త వేగం. 2030 నాటికి దక్షిణాది రైల్వే నెట్‌వర్క్ సరికొత్త హంగులతో దర్శనమివ్వబోతోంది. దక్షిణ భారతదేశ రవాణా రంగానికి సరికొత్త జవసత్వాలు అందిస్తూ, దశాబ్దాల రైళ్ల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో రూ.10,021 కోట్ల భారీ అంచనా వ్యయంతో 5 మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా నాలుగు దక్షిణాది రాష్ట్రాల మీదుగా 540 కిలోమీటర్ల మేర సాగే ఈ రైల్వే విస్తరణ, అటు ప్రయాణికులకు ఇటు సరకు రవాణాకు పెను మార్పులు తీసుకురాబోతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు కనెక్టివిటీ కష్టాలు తీరనున్నాయి. రేణిగుంట-అరక్కోణం - మిగతా3లో



## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్
# భూములకు రిజిస్ట్రేషన్

- 28 లక్షల ఎకరాలు 22--ఏ జాబితా నుండి తొలగింపు
- దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి**

రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాలకు రిజిస్ట్రేషన్లకు అవకాశం - మిగతా3లో

## రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు

- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు



# వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలి






**డోన్ డీఎస్పీ శ్రీనివాస్**

**బేతంచెర్ల:సెప్టెంబర్10,(ప్రజా జ్యోతి)** వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని డోన్ డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో గురువారం సీఐ డి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకల నిర్వహణపై ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ విగ్రహాల ప్రతిష్ఠ, ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమాలను నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు.వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ తీగలు, రహదారులు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. నిమజ్జనం సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు సూచించిన మార్గాలను పాటించాలని తెలిపారు. డీజేలు, మైక్‌ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా యువత సంయమనం పాటించాలని, ఎలాంటి గొడవలకు పాల్పడరాదని డీఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించి పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని కోరారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సీఐ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం వరకు ప్రతి కార్యక్రమంలో పోలీసుల సూచనలు పాటించాలన్నారు. ఊరేగింపు సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. యువత సంయమనం పాటించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పండుగను సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సై రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది, శ్రీ మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య , వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉస్సేన్ రెడ్డి , మారుతీ కృష్ణ శర్మ , నాగ మోహన్ రెడ్డి, చంద్రమౌలేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ముస్లిం పెద్దలు ఖాజీ నూర్ అహ్మద్, మూర్తి జావలి , ఖాజా హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా, పర్యావరణహితంగా నిర్వహించాలి

## వినాయక ఘాట్‌ను మోడల్‌గా అభివృద్ధి చేయాలని కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి

**బేతంచర్ల:సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో, పర్యావరణహితంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వినాయక నిమజ్జన మహోత్సవాల సమయంలో ప్రజలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వినాయక ఘాట్ వద్ద అవసరమైన మౌలిక వసతులు, లైటింగ్, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య ఏర్పాట్లు కల్పించి ఘాట్‌ను మోడల్‌గా అభివృద్ధి చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. ప్రజలు, కమిటీ సభ్యుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వినాయక ఘాట్ అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చడంతో పాటు తగిన చర్యలు చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని నివారించాలని కోరారు.వినాయక మండపాల ఏర్పాటు, మైక్ సెట్ల వినియోగానికి సంబంధించి సంబంధిత పోలీసు, నగర పంచాయతీ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకల సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నగర పంచాయతీ తరఫున అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మండపాల పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, నిమజ్జన ఘాట్ వద్ద పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పండుగను శాంతియుతంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు నగర పంచాయతీ అధికారులకు సహకరించాలని కోరారు.సీఐ డి. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన ముందస్తు భద్రతా మార్గదర్శకాలను, నిర్ణీత సమయ వేళలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ నాగమణి మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు ముందుగానే చేపట్టాలని తెలిపారు. వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎస్ఐ రమేష్ బాబు, నాగ మోహన్ రెడ్డి స్థానిక వినాయక చవితి ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనలో యువతే కీలక పాత్ర



**రామాపురం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపిశాక్స్) సలహా ఆదేశాల మేరకు పి.సి.ఎస్.ఎస్.--టి.ఐ. ఎన్‌జీవో ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్ డబ్ల్యూ విజయలక్ష్మి,నరసమ్మ మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్ టి ఐ), వాటి నివారణ, కండోమ్ ఉపయోగం, హెచ్ ఐ వి (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017, ఏఆర్ టి మందులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు మరియు టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ ఐ వి పై సరైన అవగాహన కలిగి, అపోహలు మరియు వివక్షను దూరం చేయడంలో యువత ముందుండాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి నివారణ కార్యక్రమాల్లో 95-95-95 లక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ ఐ వి స్థితి గురించి అవగాహన కల్పించడం, హెచ్ ఐ వి పాజిటివ్‌గా గుర్తించబడిన వారిలో 95 శాతం మందికి చికిత్స అందించడం చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందిలో వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ విజయలక్ష్మి, నరసమ్మ పిఈ నాగవేణి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## యువతలో సమైక్యతా భావాన్ని పెంపొందిస్తాం.

**యూత్ హాస్టల్స్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులు వర్మ.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** విభిన్న సంస్కృతులతో వున్న దేశ యువతను విహార పర్యటనలతో మన దేశ సంస్కృతి ని చూపించి, దాని గొప్పతనాన్ని తెలియచేసి, వారిలో సమైక్యతా భావాన్ని పెంపొందిస్తామని మంచి పౌరులుగా తీర్చిదిద్ది ఏకత్వం తో అఖండ్ భారత్ కొరకు కృషిచేస్తానని, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ అన్నారు. పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ కల్యాణ మండపం లో గురువారం జరిగిన సంస్కార భారతి జిల్లా శాఖ కార్య వర్గ సమావేశం లో. సంస్కార భారతి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు అయిన డాక్టర్ వర్మ యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికయిన సందర్భంగా సంస్కార భారతి జిల్లా శాఖ అధ్యక్షులు సి వి వి సత్యనారాయణ మూర్తి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మను ఘనంగా సన్మానించి అభినందించారు. చక్రావధానుల రెడ్డప్ప దవేజీ, బాబుశ్రీ, ప్రధాన కార్యదర్శి రాంజీ, కోశాధికారి యర్రంశెట్టి వెంకట రత్నం, పోకల వెంకన్న, కలిదిండి వెంకటపతివర్మ, చెల్లుబోయిన రాము, గంటావెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మత్స్య సహకార సంఘం నూతన ప్రెసిడెంట్ గా బోలా శ్రీనివాసులు ఏకగ్రీవం



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10** బ్రహ్మంగారిమఠం మండలం లో గురువారం జిల్లా కలెక్టర్ నియమించిన ఎన్నికల అధికారి కే.ఆనంద్ కుమార్ ,బి.మఠం ఎఫ్ డి ఓ. బాలరాజు ల ఆధ్వర్యంలో మత్స్యకారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు . బ్రహ్మం సాగరకు సంబంధించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మత్స్య సహకార సంఘం 32 మంది కమిటీ సభ్యులతో ఈ సంఘం ఈ ఎన్నికలలో 26 మంది సభ్యులతో బోలా శ్రీనివాసులు అనే మత్స్యకార ముద్దుబిడ్డను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే వైస్ ప్రెసిడెంట్ గా కందుకూరు సోమయ్య, కార్యదర్శి దగ్గర వెంకటరమణ డైరెక్టర్ గా తుపాకుల వెంకటరమణ, వజ్రాల బ్రహ్మయ్య, వజ్రాల వెంకటరమణ, పిల్లి కొండయ్య,బోలా శ్రీను ( ఆదిరెడ్డి పల్లె శ్రీను) వెళ్లిపోవడం జరిగింది. ఎన్నిక అనంతరం బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలోని మత్స్యకారులు అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అలాగే మత్స్యకారులకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానన్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా మత్స్యకారులు శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## పింఛన్ల దరఖాస్తులకు నెలాఖరు వరకు గడువు ఇవ్వాలి

**ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమల రంగారెడ్డి.**



**రాయచోటి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** పింఛనుదారులు కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న పింఛన్ల మంజూరు ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు గడువు ప్రకటించిందని, అయితే నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకోవడంలో కొంతమంది ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ల దరఖాస్తులకు నెలాఖరు వరకు సమయంయిస్తే అర్హులైన ప్రతిఒక్కరూ తమకు సంబంధించిన కేటగిరీ ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సమకూర్చుకుని పింఛన్లు మంజూరు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు తదితర వివిధ కేటగిరీలకు చెందిన పింఛనుదారులు తమ అర్హతలను నిరూపించుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే తమకు వర్తించే కేటగిరీకి సంబంధించిన గ్రూపులో నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలను అధికారులకు సమర్పించి పింఛన్ మంజూరు చేయించుకోవాలని తెలిపారు.పింఛనుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సమానంగా అవకాశం కల్పించి పింఛన్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పింఛనుదారుల సమస్యను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం గడువు పొడిగిస్తే అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రంగారెడ్డి సూచించారు.

# గాలివీడు జీవాల సంతలో కనీస సౌకర్యాలు కల్పించాలి

## గేట్ ఫీజు వసూలు చేస్తున్నప్పటికి రైతులకు సౌకర్యాలు కరువు.

## అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.



**గాలివీడు సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** గాలివీడు మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న జీవాల సంతలో రైతులు, వ్యాపారులకు అవసరమైన కనీస సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు. జీవాల సంతకు పెద్ద సంఖ్యలో రైతులు, వ్యాపారులు తరలివస్తు న్నప్పటికి వారికి కనీస వసతులు కల్పించడంలో అధికారులు, సంబంధిత నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కరువు పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటల సాగుద్వారా ఆశించిన ఆదాయం లేకపోవడంతో పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాల క్రయవిక్రయాలపై ఆధారపడి అనేకమంది రైతులు జీవనం సాగిస్తున్నారని రంగారెడ్డి తెలిపారు. అలాంటి రైతులకు జీవాల సంత ఒక ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా ఉన్నప్పటికి అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంవల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గాలివీడు గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న జీవాల సంతను కాంట్రాక్టర్ లక్షల రూపాయలకు వేలంద్వారా దక్కించుకుని నిర్వహిస్తున్నారని తెలిపారు. సంతకు వచ్చే రైతుల నుంచి ఒక జీవానికి రూ.40 చొప్పున గేట్ ఫీజు వసూలు చేస్తున్నారని, ఇలా రైతుల నుంచి పెద్ద మొత్తంలో రుసుములు వసూలు చేస్తున్నప్పటికి అందుకు తగిన సౌకర్యాలు కల్పించడంలేదని విమర్శించారు.ముఖ్యంగా సంతలో వెటర్నరీ కాంపౌండర్ అందుబాటులో లేకపోవడంవల్ల జీవాల కొనుగోలు, అమ్మకాల సమయంలో రైతులు, వ్యాపారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గాలివీడు జీవాల సంతకు కేవలం స్థానిక రైతులు మాత్రమే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రైతులు, వ్యాపారులు తరలివచ్చి జీవాల క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారని రంగారెడ్డి తెలిపారు. ప్రతివారం ఇంత పెద్దసంఖ్యలో ప్రజలు, జీవాలు ఒకే చోటకుచేరే సంతలో తాగునీరు, పశువైద్య సేవలు, పారిశుధ్యం, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఒకవైపు కరువు కారణంగా రైతుల ఆదాయం తగ్గిపోతుండగా, మరోవైపు జీవాల సంతలోకి ప్రవేశించే ప్రతి జీవానికి రూ.40 గేట్ ఫీజు చెల్లించాల్సి రావడం రైతులపై అదనపు ఆర్థిక భారంగా మారుతోందని ఆయన అన్నారు. రైతుల నుంచి రుసుములు వసూలు చేస్తున్నప్పుడు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గాలివీడు జీవాల సంతలో వెంటనే వెటర్నరీ సిబ్బందిని నియమించడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, నీడ, జీవాల కోసం అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని రంగారెడ్డి కోరారు. రైతుల నుంచి వసూలు చేస్తున్న గేట్ ఫీజుకు తగిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.తక్షణమే సమస్యలను పరిష్కరించి రైతులకు, జీవాల వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూడకపోతే రైతులను సమీకరించి సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేలా పోరాట కార్యక్రమాలు చేపడతామని రంగారెడ్డి హెచ్చరించారు.

# నత్తనడకన సాగుతున్న కొత్త పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియ

**గడువు తక్కువగా ఉండటంతో ఆందోళనలో దరఖాస్తుదారులు**

**కొత్త పెన్షన్లకు దరఖాస్తు గడువు పెంచాలి: సిపిఐ మండల కార్యదర్శి పెద్దళ్లపల్లి ప్రభాకర్ డిమాండ్**





**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినప్పటికీ, బ్రహ్మంగారి మఠం మండలంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో అర్హులైన పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి పెద్దళ్లపల్లి ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేదలు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన గడువు చాలా తక్కువగా ఉండటంతో, ప్రతి అర్హుడూ దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేకుండా పోతోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానం తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మరోవైపు సాంకేతిక సమస్యలు, సర్వర్ సమస్యలు, దరఖాస్తుల నమోదులో ఆలస్యం, అవసరమైన ధ్రువపత్రాలు సమకూర్చుకోవడంలో జాప్యం వంటి కారణాలతో కూడా అర్హులైన అనేక మంది దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపారు.సచివాలయాలలో కొత్త పెన్షన్లు దరఖాస్తు చేయడంలో కొన్ని సచివాలయాలలో అవసరమైన సిబ్బంది లేకపోవడంతో మరికొన్ని సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో దరఖాస్తులు నిలిచిపోతున్నాయని దరఖాస్తులు వేగవంతం చేసేలా సచివాలయ ఉద్యోగులకు దిశా నిర్దేశం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న గడువు ముగిసేలోపు అన్ని అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం సాధ్యం కాదని, అందువల్ల కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువును ప్రభుత్వం వెంటనే పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. గడువు పొడిగించిన విషయాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. అర్హత ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం లేదా సాంకేతిక కారణాలతో ఎవరి దరఖాస్తు తిరస్కరణకు గురికాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్ కేవలం ప్రభుత్వ సహాయం మాత్రమే కాదని, వారి కనీస జీవన భద్రతకు ఎంతో ముఖ్యమైన ఆధారమని ప్రభాకర్ పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని గడువు పెంపుతో పాటు దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ తరఫున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ మండల నాయకులు సుజన్ పాల్గొన్నారు.

# త్రాగునీటి కోసం తెలుగుగంగకు నీరు విడుదల చేయాలి..!

## అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

## రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి





**దువ్వూరు,సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )**మైదుకూరు నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెలుగోడు నుంచి తెలుగు గంగకు సంబంధించిన ఎస్ఆర్1, ఎస్ఆర్ 2 ప్రాజెక్టులకు వెంటనే నీటిని విడుదల చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అఖిల భారత రెడ్డి సంఘం రైతుభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముంచాల సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు దువ్వూరులో మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కోసం నీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దువ్వూరు మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామం సమీపంలోని తెలుగుగంగ ఎస్ఆర్-1 ప్రాజెక్టు, మైదుకూరు మండల పరిధిలోని గంజికుంట-ఏకర్లపాలెం ప్రాంతం సమీపంలోని ఎస్ఆర్-2 ప్రాజెక్టులకు వెలుగోడు నుంచి నీటిని విడుదల చేసి జిల్లా ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 7వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ ద్వారా కడప జిల్లాకు తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తాగునీటి అవసరాల కోసం 10 టీఎంసీల నీరు, అలాగే గాలేరు-నగరి, సుజల-స్రవంతి ద్వారా 13 టీఎంసీల నీరు వెలుగోడు నుంచి విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు. అయితే వైస్సార్ కడప జిల్లాలోని తెలుగు గంగ ప్రాజెక్టులకు ఇప్పటివరకు చుక్క నీరు కూడా చేరలేదని వారు ఆరోపించారు. ప్రాజెక్టుల్లో ఇప్పటికే ఉన్న నీటిని వాటికి అనుబంధంగా ఉన్న చెరువులకు విడుదల చేసి నింపడం జరుగుతోందని, దీంతో ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోయి అవి ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వెలుగోడు నుంచి నీటిని విడుదల చేసి తెలుగు గంగ ఎస్ఆర్-1, ఎస్ఆర్-2 ప్రాజెక్టులను నీటితో నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాల వరకు నంద్యాల, ఆళ్లగడ్డ శాసనసభ్యులు, అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. ఇప్పటికే నంద్యాల, ఆళ్లగడ్డ పరిధిలోని చెరువులు, కుంటలు నిండిపోయాయి. మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వెంటనే తెలుగుగంగ ఉన్నతాధికారులతో మాట్లాడి వైయస్సార్ కడప జిల్లాలోని తెలుగు గంగ ప్రాజెక్టులకు నీరు నింపాలని వారు తెలిపారు.ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించకపోతే అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, రైతులు, ప్రజలతో కలిసి సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు.

# లక్కిరెడ్డిపల్లె రామాపురం మండలాల నెలసరి ఆరోగ్య కార్యకర్తల సమావేశం



**రామాపురం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** ఆరోగ్య కార్యకర్తలకు సి. హెచ్. సి లక్కిరెడ్డిపల్లి నందు నెలసరి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యంగా మగ ఆరోగ్య కార్యకర్తలకు ఈ క్రింది విధముగా తెలియజేయడం జరిగినది. ప్రతిరోజు మీ మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు ఆడవారి చే విక్టరీ కంట్రోల్ రైస్ చేయడం ప్రతి శుక్రవారం ఫ్రైడే చేయడం సభ్ యూనిట్ పరిధి లోపాలనూ ఈ క్రింద విషయాలన్నీ తెలియపరచడం జరిగినది. మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సెక్రటేరియట్ లో ఏ ఇండికేటర్ తక్కువ ఉందో ఏరోజుకారోజు యాప్ పరిశీలించి ఆడ ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని కోరడమైనది, లక్కిరెడ్డి పల్లి సభ్యూనిట్ పరిధిలోని ఉదాహరణకు రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీ వెంకట్ రెడ్డి గారి పల్లి,పప్పి రెడ్డి గారి పల్లి, బై రెడ్డి గారి పల్లి, గోపగుడిపల్లి, నూలువిడి -ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూలువీడు కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దప్పేపల్లి దిన్నపాడు పందిళ్ళపల్లి గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో ఎగువగొట్టి వీడు గాలివీడు 01, 02.03 దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మద్దిరేవుల, కేఎస్ఆర్ పల్లి లక్కిరెడ్డిపల్లి 02 పై సచివాలయాలన్నీ వారం వారశీ చాలా వెనకబడి ఉన్నాయని మగ ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేస్తూ వీరి ద్వారా నూటికి నూరు శాతం చేయించాలని తెలియజేయడం జరిగినది.

# బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీటీసీ కవలకురి రమణ నాయుడు

**విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హామీ**

**ఆహారం, బాత్రూమ్ వసతులపై అసంతృప్తి**



**పోరుమామిళ్ల సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహాన్ని ఎంపీటీసీ కవలకురి రమణ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని ప్రతీ గదిని పరిశీలించి, అక్కడ నివసిస్తున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా, నాణ్యమైన ఆహారం అందడం లేదని మరియు బాత్రూమ్‌లు పరిశుభ్రంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఎంపీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల తీవ్రతను గమనించిన రమణ నాయుడు, హాస్టల్‌లో మౌలిక సదుపాయాల లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... “విద్యార్థుల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా నాణ్యమైన భోజనం, మెరుగైన బాత్రూమ్ వసతులు మరియు ఇతర అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే సమకూరుస్తాం” అని స్పష్టమైన హామీ ఇచ్చారు. అలాగే, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

**ఎస్ఐ ధనుంజయుడు**



**దువ్వూరు,సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం ప్రతి గ్రామంలో కూడా వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు ఒక ప్రకటనలో తెలిపారు.కడప జిల్లా ఎస్పీ శ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండలాలలో వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేయడం జరుగుతుంది. నిమజ్జనం రోజున డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతి ఉండదు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని కోరడమైనది. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించి, శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కోరుకుంటున్నాను.వాహనదారులు నిబంధనలు పాటించాలని, వినాయక స్వామివారి నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్, లారీ, ఆటో తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరడమైనది. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలి. వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసిన నిర్వాహకులు భద్రతా చర్యల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.విగ్రహం నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలి. వినాయక చవితి పండుగను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు దువ్వూరు మండల ప్రజలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పోలీసులు తెలిపిన నిబంధనలను ప్రతి వినాయక ఉత్సవ కమిటీ సభ్యుడు, భక్తుడు తప్పనిసరిగా పాటించాలని, పండుగను ఆనందంగా మరియు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి





## : సీఐ రామకృష్ణ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ సూచించారు. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు జయరాములు, రంగారావు, ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గణేష్ మండపాల ఏర్పాటులో విద్యుత్ భద్రత, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని సీఐ రామకృష్ణ కోరారు. మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని హెచ్చరించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## శీర్షిక: మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

### – పర్యావరణాన్ని కాపాడదాం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



చవినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ వినాయక చవితి పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలు వినియోగించడం మంచిదని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర రసాయనాలతో రూపొందించిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం అవి నీటిలో కరగకపోగా రసాయనాల వల్ల చెరువు, నదిలో ఉండే జీవజాతిపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కావున ఇళ్లల్లో, మండ పాలలో పూజించే విగ్రహాలు కేవలం మట్టితోనే రూపొందించి పూజించుకోవడం పర్యావరణ హితమన్నారు. అలాగే గతవతి సహజ పదార్థాలు నివృతించే మండప సమీపంలో ఎక్కడైనా ప్లాస్టిక్ వినియోగం ఉండరాదన్నారు. ప్రసాదాలు, పానీయాలు ప్లాస్టిక్ కారకాలతో కాకుండా బ్రహ్మాస్మాయ వస్తువులను వినియోగించుకోవాలని చెప్పారు. అదేవిధంగా ప్రసాద వితరణ కార్యక్రమాల వల్ల పరిసరాల పరిశుభ్రతకు విఘాతం కలిగించరాదన్నారు. క్రమ పద్ధతిలో ప్రసాద వితరణలు జరిపి వ్యర్థాలను ప్రత్యేక డస్ట్ బిన్స్ లో వేసుకోవాలన్నారు. అందరి సహకారంతో వినాయక చవితి పర్యావరణ రహితంగా జరగాలని ఆంక్షలు వ్యక్తం చేశారు. ఇది చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ గారు వినాయక చవితి సందర్భంగా చేసిన పిలుపు.

## ఘనంగా శ్రీకృష్ణ వేడుకలు



**బనగానపల్లె: (కొలిమిగుండ్ల) సెప్టంబర్=10 ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత కొలిమి గుండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవ వేడుకల్లో పాల్గొన్న బనగాన పల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శాలువ కప్పి మెమెంటో ను అందచేసిన మండల త్రైత సిద్ధాంత మండల సభ్యులు ఈ కార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి,అంబటి రవిరెడ్డి, కటికవా నికుంట మోహన్ రెడ్డి,మండల త్రైత సిద్ధాంత మండల సభ్యులు సంజీవ బాబు,హరికృష్ణ,ఓబులేసు, అశోక్ ,నవీన్, వైఎస్సార్సీ పీ నాయకులు ఇటిక్యాల చంద్ర శేఖర్ రెడ్డి, మీర్జాపురం మహేశ్వర రెడ్డి, పేరంనంద కిషోర్ రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి,మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పత్రికా స్వేచ్ఛను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**జర్నలిస్టులపై అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి**
**-- సీపీఐ**



**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి సెప్టెంబర్ 10**
**ప్యాపిలి:** నంద్యాల పట్టణం జరిగిన జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమాత్రం సమంజసం కాదని సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి మహేష్ తీవ్రంగా ఖండించారు. భూముల ఆక్రమణలు, మట్టి తవ్వకాల అక్రమాలపై వార్తలు రాసినందుకే జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా పత్రికా స్వేచ్ఛను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం నాలుగో స్థంభం అని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులపై పోలీసుల దౌర్జన్యపూరిత చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మహేష్ అన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులను భయాందోళనలకు గురిచేసే విధంగా వ్యవహరించడం మరింత బాధాకరమన్నారు. వార్తలు రాసినందుకు కేసులు, ప్రశ్నించినందుకు అరెస్టులు చేస్తే సామాన్య ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి? అని ఆయన ప్రశ్నించారు.వెంటనే జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని సీపీఐ ప్యాపిలి మండల సమితి డిమాండ్ చేస్తోందన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు జర్నలిస్టులకు సీపీఐ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## ప్యాపిలిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా జాతీయ స్థాయికి రెండు ప్రాజెక్టులు ఎంపిక




**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 10 ప్యాపిలి:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేదనే అపోహలను పటాపంచలు చేస్తూ ప్యాపిలి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. విద్యార్థులు రూపొందించిన రెండు వినూత్న సైన్స్ ప్రాజెక్టులు నేషనల్ సైన్స్ ఫేర్ కు ఎంపికయ్యాయి.విద్యార్థి అబ్దుల్ గఫూర్ రూపొందించిన 'మస్కిటో ట్రాపర్', విద్యార్థి కృష్ణ రూపొందించిన 'డ్రైనేజ్ కెనాల్ క్లీనర్' ప్రాజెక్టులు అందరి ప్రశంసలు అందుకున్నాయి. ఇవి తక్కువ ఖర్చుతో సామాన్య ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఉన్నాయని న్యాయనిర్ణేతలు కొనియాడారు.ఈ సందర్భంగా స్కూల్ ఎవీ పద్మ బాయ్ గారు సైన్స్ టీచర్స్ ని, విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథం పెరగాలని ఆమె పిలుపునిచ్చారు.విద్యార్థులను తీర్చిదిద్దిన సైన్స్ ఉపాధ్యాయులు నందీశ్వర రెడ్డి, నసీర్ బాషా, శేఖర్, శ్రీనివాసులును, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ కుమా ర్, సుదర్శన్ రెడ్డి, రమేష్, శంకర్, రాజేంద్ర, శ్రీదేవి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం





**చాగలమర్రి , సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో దాదాపు గా 15 సంవత్సరాలుగా చాగలమర్రి మేజర్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న యు.శ్రీనివాసులు కరోనా సమయములో అకాల మరణం చెందారు.వారి గుర్తుగా గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో నగళ్లపాడు వృద్ధాశ్రమంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యములో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణమ్మ రవీంద్ర శ్రీనివాస్ మనోజ్ కేశ్వరి వరలక్ష్మి మెక్కలూరి రాజశేఖర్ కాశీనాథ్ వల్లంకొండు సాయి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విద్యుత్ కోతలు దోమల బెడదతో అల్లాడుతున్న ప్రజలు



**నంద్యాల:సెప్టెంబర్=10 ప్రజాజ్యోతి** లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతను ఎత్తివేయాలి సిపిఎం నంద్యాల. లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న, బాల వెంకట్ గా తెలియజేశారు గురువారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల రోడ్లపై నీళ్లు నిలువ ఉండటం వల్ల అక్కడ దోమలు చేరి ప్రజలకు కుట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అంటురోగాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు లేక ప్రజలకు పనులు లేక పూట గడవని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ అధికారులు లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు ను సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు కరెంటు కోతలతో పిల్లలు, వృద్దులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న స్థానిక అధికార పార్టీ నాయకులు , విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారని అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరంతరం కరెంటు ఇస్తామని చెప్పి గద్దెనెక్కినటువంటి ప్రభుత్వం నిరంతరం రాత్రి సమయాల్లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో కోతలు విధించడం చాలా దుర్మార్గంగా ఉందని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహానికి గురికాకుండా విద్యుత్ అధికారులు కరెంటు కోతలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంజీవ రాయుడు రామకృష్ణుడు పాల్గొన్నారు

## అవుట్‌పుట్ బిజినెస్‌పై ఎఫ్‌పీఓలు దృష్టి పెట్టాలి

**– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి.**



**నందవరం, సెప్టెంబరు 10 (ప్రజా జ్యోతి):** రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓలు) కేవలం ఇన్‌పుట్ బిజినెస్‌కే పరిమితం కాకుండా అవుట్‌పుట్ బిజినెస్‌పై దృష్టి పెట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి సూచించారు. రైతు స్వరాజ్యం ఎఫ్‌పీఓ 8వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గత ఎనిమిదేళ్లుగా ఎఫ్‌పీఓ అభివృద్ధి చెందడం అభినందనీయ మని, ప్రస్తుత టర్నోవర్ రూ.79 లక్షలకు చేరడం శుభపరిణామమన్నారు. ఉల్లి, మిరప వంటి పంటలకు విలువ జోడింపు, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించాలని సూచించారు. టర్నోవర్‌తో పాటు లాభదాయకతపై దృష్టి సారించి, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ ప్రతినిధులు, జేపీ మాస్, కోరమాండల్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆలమూరు శ్రీ జనార్ధన స్వామి వారికి రూ.2,24,818ల హుండీ ఆదాయం



**ఆలమూరు సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):**నారద ప్రతిష్టితమైన నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామివారి ఆలయానికి రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. గురువారం దేవాదాయ శాఖ రామచంద్రపురం తనిఖీదారు బాలాజీ రామ్ ప్రసాద్ ఆదేశాలతో మూలస్థానం గ్రూప్ ఆలయాల ఈవో మద్దూరి శివరామకృష్ణ, ఆలయ ఈవో నరేంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో హుండీని తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా అధిక స్థాయిలో హుండీ ఆదాయం లభించడం విశేషం. మొత్తం నోట్లు, నాణేలు కలిపి రూ.2,24,818ల ఆదాయం లభించి నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు, గ్రామస్తులు, మహిళా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గతంలో కన్నా అధిక సంఖ్యలో ఆదాయం రావడానికి,నానాటికి స్వామి మీద భక్తులకు పెరుగుతున్న అచంచల భక్తి విశ్వాసాలే కారణమని భక్తులు అభిప్రాయపడ్డారు. ఇందుకు కృషి చేస్తున్న ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబును ఈవో ఎమ్మెస్సార్ కృష్ణ, ఈవో నరేంద్ర కుమార్ లతో పాటు పలువురు అభినందించారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలతో భక్తుల కోరికలు నెరవేరుస్తున్న స్వామివారి మహత్యానికి ప్రతీకగా ఈ ఆలయం యొక్క వైభవం దిన,దిన ప్రవర్ధమానమ వుతుందని ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సురేంద్ర



**గుంతకల్లు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రా లను ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సురేంద్ర ఆకస్మికంగా సందర్శించి, స్వర్ణాంధ్ర-- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ముఖ్యంగా స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలు, ఆరోగ్య కేంద్రాల పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వ హణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, సిబ్బందితో మాట్లాడి వివిధ కార్యక్రమాల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ పర్యటనలో మెడికల్ ఆఫీసర్ డా. గంగాధర్, డా. అరుణ, డా. రాఘవేంద్ర, డా. సంజిదా మరియు సంబంధిత పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నా రు. భవిష్యత్తులో నూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమా లను సమర్థవంతంగా అమలు చేస్తూ, పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సురేంద్ర సిబ్బందికి సూచించారు.

## ఎమ్మార్పీ కంటే అధిక ధరల వసూలు.. సిరివెళ్లలో దుకాణాలపై తక్షణమే తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్





**నంద్యాల (శిరివెళ్ల)సెప్టెంబర్=10 ప్రజాజ్యోతి** సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో నిత్యావసర సరుకులను గరిష్ట రిటైల్ ధర (ఎంఆర్ పి ) కంటే అధికంగా విక్రయిస్తూ వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారంటూ ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో చక్కెర, బెల్లం, పూజా సామాగ్రి మరియు వంట నూనెల ధరలను కొందరు వ్యాపారులు ఎటువంటి నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా పెంచి అమ్ముతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ నిత్యావసర సరుకుల కొనుగోళ్లు సాధారణంగా పెరుగుతుంటాయి కాబట్టి, ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దోపిడీని అరికట్టేందుకు సిరివెళ్ల తహసీల్దార్ మరియు తూనికలు కొలతల శాఖ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి మండలంలోని అన్ని కిరాణా, జనరల్ మరియు హోల్‌సేల్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించి ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా సదరు దుకాణదారులపై ఉపేక్షించకుండా భారీ జరిమానాలు

## గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

**మొత్తం 23 వార్డులకు ముసాయిదా కేంద్రాల గుర్తింపు**



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని మొత్తం 23 వార్డులకు సంబంధించి సిద్ధం చేసిన డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను అధికారులు గురువారం విడుదల చేశారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ జాబితాను రూపొందించినట్లు గొల్లప్రోలు పురపాలక సంఘం కమిషనర్ దివిజ సంపతి ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. రాబోయే ఎన్నికలను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలుగా ఓటర్ల సౌకర్యార్థం ఈ పోలింగ్ కేంద్రాలను ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నారు.పౌరులందరికీ అందుబాటులో ఉండేలా ఈ ముసాయిదా పోలింగ్ స్టేషన్ల వివరాలను గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయ ప్రధాన నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. వీటితో పాటు పట్టణంలోని సంబంధిత సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజల పరిశీలనార్థం ఉంచినట్లు కమిషనర్ తెలిపారు. ఓటర్లు తమ తమ వార్డుల్లో కేటాయించిన పోలింగ్ కేంద్రాల వివరాలను చూసుకోవచ్చని సూచించారు.ప్రకటించిన పోలింగ్ స్టేషన్ల పరిధి, వాటి స్థానాలపై ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు-చేర్పుల గురించిన సూచనలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ అభ్యంతరాలను సమర్పించడానికి సెప్టెంబర్ 11వ తేదీ (శుక్రవారం) అనగా సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే గడువు ఉందని పేర్కొన్నారు.సమయం తక్కువగా ఉన్నందున ఆయా వార్డుల ప్రజలు, రాజకీయ పక్షాలు త్వరగా పరిశీలించుకుని, ఏవైనా ఫిర్యాదులు ఉంటే గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయంలో నేరుగా అందజేయాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే అభ్యంతరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబోమని స్పష్టం చేశారు. గడువులోగా అందిన అన్ని దరఖాస్తులను, క్షేత్రస్థాయి సూచనలను నిష్పక్షపాతంగా పరిశీలించి, ఉన్నతాధికారుల అనుమతితో తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ఖరారు చేస్తామని మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఈ సందర్భంగా తెలియజేశారు.

## గొల్లప్రోలు మండలంలో చెరువుల అభివృద్ధి పనుల తనిఖీ

**ఈ నెల ఆఖరి నాటికి పనులు పూర్తి చేయాలి ఉన్నతాధికారుల ఆదేశంపనుల నాణ్యతను పరిశీలించిన చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, ప్రాజెక్ట్ డైరెక్టర్**



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 పథకం కింద జరుగుతున్న చెరువుల అభివృద్ధి పనులను గురువారం ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి. గోపీచంద్, పి.ఎ.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. శివరామప్రసాద్ సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. మండలంలోని వన్నెపూడి మంచినీటి చెరువు, దుర్గాడ మంచినీటి చెరువు, ఏపీ మల్లవరం, ఎకే మల్లవరం, చేబ్రోలు, కోటలంక వాని చెరువులను వారు సందర్శించారు. ఈ సందర్భంగా చెరువుల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్‌లు, బెంచీలు, చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, సౌర విద్యుత్ దీపాలు ,ఇతర అభివృద్ధి పనుల నాణ్యతను వారు నిశితంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, జరుగుతున్న అన్ని పనులను ఈ నెల ఆఖరి నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. వసంత మాధవ్, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి. జ్యోతి బాబు, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ఎం. బాలాజీ, అడిషనల్ ప్రోగ్రామ్ అధికారి బెజవాడ సత్యనారాయణ, సాంకేతిక క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. అలాగే జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్, పి. తమ్మా రావు, చిన్న భాస్కర్ రెడ్డి, తడవర్తి చెక్కరావు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా ఎటపాక కన్నాయిగూడెం రహదారి!

**ఇసుక లారీల ధాటికి 7.8 కిలోమీటర్ల మేర ధ్వంసమైన ఆర్ అండ్ బి రోడ్డు**

**రోజురోజుకూ పెరుగుతున్న ప్రమాదాలు నిమ్మకు నీరెత్తిన తెలంగాణ అధికారులు**

**ఈనెల 16లోగా మరమ్మతులు చేయకుంటే లారీలను అడ్డుకుంటాం: గ్రామస్థుల హెచ్చరిక**

**ఎస్సై అప్పలరాజుకు వినతిపత్రం అందజేసిన టీడీపీ నేతలు, స్థానిక ప్రజలు**







**ఎటపాక, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** అధికారుల నిర్లక్ష్యం, మితిమీరిన ఇసుక లారీల రాకపోకల వల్ల ఎటపాక మండలంలోని ప్రధాన ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా మారి మృత్యుకుహరంగా తయారైంది. ఎటపాక నుండి కన్నాయిగూడెం మీదుగా చర్ల వెళ్లే ఈ రహదారిపై ప్రయాణం చేయడమంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోందని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మృత్యుదారిగా మారిన 7.8 కిలోమీటర్ల మార్గం**

ఆంధ్రప్రదేశ్ పరిధిలోని రాజుపేట నుండి కన్నాయిగూడెం వరకు సుమారు 7.8 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆర్ అండ్ బి రహదారి నిత్యం వందలాది ఇసుక లారీల రాకపోకలతో పూర్తిగా కొట్టుకుపోయింది. తెలంగాణలోని చర్ల నుండి ఆంధ్రాలోని ఎటపాక మీదుగా భద్రాచలం పట్టణానికి ఇసుక రవాణా నిరంతరం సాగుతుండటంతో రోడ్డుపై భారీ గుంతలు పడ్డాయి. భారీ ఎత్తున ఎగురుతున్న దుమ్ము, ధూళితో స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షం పడితే గుంతల్లో నీరు నిలిచి రోడ్డు ఎక్కడుందో తెలియక నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే పలువురు బైకర్లు కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. రోడ్డు దుస్థితి వల్ల బస్సులు నడపడం కష్టతరంగా మారిందని ఆర్టీసీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తుండగా, ఆటోలు, కార్లు నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి.

**పట్టించుకోని తెలంగాణ యంత్రాంగం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను అనుసంధానించే ఈ కీలకమైన అంతర్రాష్ట్ర రహదారి ఛిద్రమై ప్రజల ప్రాణాలు పోతున్నా తెలంగాణ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. తెలంగాణకు కోట్ల రూపాయల ఇసుక వ్యాపారం జరుగుతున్నా, రోడ్డు అభివృద్ధిని గాలికొదిలేసి చోద్యం చూస్తున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**16లోగా మరమ్మతులు చేయకపోతే లారీల నిర్బంధం!**

రహదారి సమస్యపై ఎటపాక, పిచ్చుకలపాడు, కన్నాయి గూడెం గ్రామపంచాయతీల ప్రజలు తిరుగుబాటు బాట పట్టారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈనెల 16వ తేదీలోగా తెలంగాణ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్రా గ్రామాల మీదుగా సాగే ఇసుక లారీల రాకపోకలను పూర్తిగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక ఎస్సై జి.అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, నాయకులు బండారు భద్రరావు, సూరేటి సత్యనారాయణ, తోట రమేష్, అనుగోజు మురళి, మువ్వా రాము, లావుడ్య రవి నాయక్, బోడ సామ్య నాయక్, దాడి ప్రవీణ్, దాడి రమేష్, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొని రోడ్డును బాగుచేసి ప్రజల రాకపోకలను సుగమం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఎన్ టీ ఆర్ గృహ నిర్మాణ పథకము కింద 2019-2020 సంబంధించిన బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలి

**కోవెలకుంట్ల:సెప్టెంబర్ =10 ప్రజాజ్యోతి** ఎన్ టీ ఆర్ గృహ నిర్మాణ పథకం కింద2019-2020కి సంబంధించి బిల్లులు మంజూరు అయిన వారికి కొందరికి ఒక రూపాయి బిల్లు పడింది మరికొందరికి బేస్ మటం బిల్లు సిమెంటు ఐరన్ ఇచ్చారు అంతటితో ఆ బిల్లులు ఆగిపోయాయి. కొందరు అప్పు చేసి ఇంటి నిర్మాణము పూర్తి చేసుకున్నారు. వారు ఇప్పటికీ తీసుకున్న అప్పుకు వడ్డీలు కడుతున్నారు. కొందరు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోలేక బాడుగ ఇంట్లో ఉంటూ అద్దె కట్టలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద బిల్లులు మంజూరైన వారికి వెంటనే బిల్లులు రిలీజ్ చేయాలి. గత వైసిపి ప్రభుత్వం కూడా వీరిని పట్టించుకోలేదు జగనన్న గృహ నిర్మాణ పథకం కింద బిల్లులు మంజూరు అయిన వారికి బిల్లులు పడ్డాయి తప్ప 2019-2020కి సంబంధించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం వారికి బిల్లులు ఇవ్వలేదు. దీనివలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తప్ప ఏ ప్రభుత్వము వీరి గురించి ఆలోచించి వీరికి బిల్లులు మంజూరు అయ్యేలా చేయలేదు. కావున ఇప్పటి కూటమి ప్రభుత్వమైనా బిల్లులు మంజూరు చేయాలి. కూటమి ప్రభుత్వము వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయింది. అయినా ఒక్క గృహ నిర్మాణమైన ముందుకు వెళ్లలేదు. వారు కొత్తగా మళ్లీ ఇంటి స్థలమునకు లేదా గృహ నిర్మాణమునకు అప్లై చేసుకోవడానికి వీలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు




కావున ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు మంజూరు చేయవలసిందిగా మనవి

## పర్యావారన పరిరక్షణ అవగాహన సదస్స



**బనగానపల్లె:సెప్టంబర్=10 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి గారి సొంత నిధులతో 60 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మొక్కలకు 60 తెలుగు సంవత్సరాల పేర్లను పెట్టి, నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్ జీ సి ) వాలంటీర్లు, పాఠశాల విద్యార్థినుల సమక్షంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా విద్యార్థినులు చెట్టు ఆకారంలో చేసిన సమూహ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ సందేశంతో విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆలోచింపజేసేలా సాగింది. ప్రతిభ కనబరిచిన బాలికలను ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం ఎన్ ఎంఎంయస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన 23 మంది విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీమతి జైబున్నిస (హిందీ ఉపాధ్యాయురాలు), శ్రీమతి రమాదేవి (తెలుగు ఉపాధ్యాయురాలు) తో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి వారు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. భగవద్గీత శ్లోకాలపై నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులను మరియు శ్లోకాలను నేర్పించిన శ్రీమతి గౌరి (యస్ ఏ తెలుగు ఉపాధ్యాయురాలు)తోకూడా ఘనంగా సన్మానించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి, నైతిక విలువలు మరియు ప్రతిభా వికాసంలో విద్యార్థినులను ప్రోత్సహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు నిలువెత్తు రూపం శిల్పా మహిళా సహకార్ బ్యాంక్..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

**నంద్యాల:సెప్టెంబర్=10 ప్రజాజ్యోతి** ఎన్నికల కోసమో లేక ఓట్లకోసమో కాకుండా నిస్వార్థంగా గత 10 సంవత్సరాల నుండి నిర్విరామంగా మహిళా సాధికారతకు కృషిచేస్తున్న సంస్థగా మహిళల నమ్మకాన్ని చూరగొన్న సంస్థ శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గెలిచినా ఓడినా ఎటువంటి లాభాపేక్షలేకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా నిలబడి మహిళల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన తెలిపారు. గురువారం శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 167 మంది లబ్ధిదారులైన మహిళలకు 30 లక్షల 63వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శిల్పా కుటుంబం ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తామని, నిజాయితీగా ఉంటామని, నిజమే చెబుతారని, మోసాలు చెయ్యమని స్పష్టంచేశారు. గెలుపు ఓటములకు అతీతంగా నిర్విరామంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మంచి చేసేవారిని చెయ్యనివ్వకపోగా వారు మంచి చేసేదిలేదని పేర్కొన్నారు. అడ్డుకునే వారికి ఆస్తులు ఉన్నా అధికారాలు ఉన్నా ప్రజల కోసం మంచి చేసే మనస్తత్వం మాత్రం లేదని అన్నారు. శిల్పా సేవాసమితి సేవలను కక్షపూరితంగా అడ్డుకొని టెక్కె మార్కెట్ యార్డు కాంప్లెక్స్ నుండి శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ ను, రైతు సహకార్, మహిళా బ్యాంక్ ను ఖాళీ చేయించారని, అయితే అక్కడ ఏ ఒక్క దుకాణంలో నేటికీ వ్యాపారాలు చేయడం లేదని ఇది ప్రజలు గమనించాలన్నారు. మంచి చేసే సంస్థలను నడవనివ్వాలని హితవుపలికారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి






రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు చేపట్టి దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే కొత్త ఆలోచనలతో వ్యాపారాలు చేయాలని ఆసక్తి, ఉత్సాహం ఉన్న వారికి శిక్షణ అందించే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనే జర్ హరిలీల, మహిళలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు దోమతెరల వినియోగం తప్పనిసరి






**మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అప్రమత్తత అవసరం**

**నల్లకుంటలో దోమతెరల పంపిణీ**

**గొమ్ముకొత్తగూడెంలో గర్భిణులకు వైద్య పరీక్షలు**

**పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దినకర్**

**ఎటపాక, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల నివారణకు దోమతెరల వినియోగం తప్పనిసరి అని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి స్పష్టం చేశారు. ఎటపాక మండలం గౌరీదేవిపేట పీహెచ్‌సీ పరిధిలోని నల్లకుంట గ్రామంలో గురువారం విస్తృతంగా దోమతెరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దోమకాటు వల్ల ప్రబలే మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులపై స్థానిక ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రజలు రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, తద్వారా దోమకాటు నుంచి సంపూర్ణ రక్షణ పొందవచ్చని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు.

**గొమ్ముకొత్తగూడెంలో గర్భిణులకు వైద్య పరీక్షలు**

ఎటపాక మండలంలోని గొమ్ముకొత్తగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్‌సీపీ వైద్య శిబిరానికి గౌరీదేవిపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దినకర్ హాజరయ్యారు. శిబిరంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని డాక్టర్ దినకర్ సూచించారు. ఈ రెండు కార్యక్రమాల్లో మలేరియా విభాగం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగీ నివారణే లక్ష్యం... పెదర్కూరులో భారీగా దోమతెరల పంపిణీ

## రెండో విడతలో క్రిమిసంహారక దోమతెరల పంపిణీ కార్యక్రమం

## ప్రజలు తప్పనిసరిగా దోమతెరలు వినియోగించాలని వైద్యాధికారుల సూచన





**కూనవరం, సెప్టెంబర్ 10: ప్రజా జ్యోతి** మలేరియా, డెంగీ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే ప్రాణాంతక వ్యాధులను అరికట్టే లక్ష్యంతో కూనవరం మండలం పెదర్కూరు గ్రామంలో క్రిమిసంహారక దోమతెరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలవరం జిల్లా కలెక్టర్, చింతూరు ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓల సూచనలతో కూటూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసమూర్తి దొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెదర్కూరు సచివాలయం పరిధిలోని పెదర్కూరు గ్రామంలో కూనవరం మండల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది సమక్షంలో దోమతెరలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమతెరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయగా, ప్రస్తుతం రెండో విడతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ వంటి వ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని వైద్య సిబ్బంది సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమల వ్యాప్తికి అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగమణి, ఎంపీడీవో ఆశీర్వాదం, ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీ అమ్మాజీ, ఐసీడీఎస్ సీడీపీవో మల్లిక, సచివాలయ కార్యదర్శి హరేరామ్ రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు రత్తమ్మ, జయలక్ష్మి, వీఓ లీడర్ పొద్దమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బందిలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ అర్జున్, ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ ముతేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంతకుమారి, వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజనరీ సీఎం చంద్రబాబు ఆలోచనతో కృష్ణా డెల్టాకు సాగు తాగునీటి భరోసా

**రైతుల పక్షాన నిలిచే ప్రభుత్వం మాది – ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**




**బాపట్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో చేపట్టిన పట్టిసీమ ఎత్తిపోతల పథకం కృష్ణా డెల్టా రైతులకు సాగునీటి భరోసా కల్పించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దోహదపడుతోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తామని స్పష్టం చేశారు. పట్టిసీమ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజనరీ ఆలోచనకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించడం ద్వారా కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీటి కొరత లేకుండా చేయడంతో పాటు, తాగునీటి అవసరాలకు కూడా నీటి లభ్యతను పెంచేలా చర్యలు చేపట్టారని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరిస్తోందన్నారు రాష్ట్రంలో రైతే రాజు అనే విధానంతో రైతులకు అవసరమైన సాగునీరు అందించడంతో పాటు పంటలకు, పశు సంవర్ధక రంగానికి అవసరమైన నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలువలు, చెరువులు, సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని నరేంద్ర వర్మ తెలిపారు. రైతులతో పాటు పశుపోషకులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పశువులకు నీరు, పశుగ్రాసం అందించేలా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలవాలి. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించడం మా ప్రభుత్వ బాధ్యత. రైతుల ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుంది అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బాపట్ల బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు పెట్టిన అక్రమ కేసులో ఎత్తివేయాలని నిరసన




**గుంతకల్లు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల కానిస్టేబుల్ మరియు ఎస్ఐ పోస్టులను భర్తీ చేయాలని కాకినాడలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పెట్టిన అక్రమ కేసులో ఎత్తివేయాలని గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నాయకులు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు డు సురేంద్రబాబు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అదేవిధంగా మెగా పోలీసు రిక్రూట్మెంట్ చేపడతామని చెప్పి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాటికి రెండు సంవత్సరాలు పూర్తయినా కూడా జాబ్ క్యాలెండర్ ఊసే లేదు అది కూడా గత ప్రభుత్వంలో విడుదల చేసినటువంటి మెగా డీఎస్సీ నే డీఎస్సీ విడుదల చేసినమని చెబుతూ గొప్పలు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి 2 లక్షల 14 వేల పోస్టులకు గాను కేవలం 3000 పోస్టులను వదులు తూ దాన్ని జాబ్ క్యాలెండర్ల చూపుతూ ఇది సరైనది కాదని. అదే విధంగా పోలీస్ కానిస్టేబుల్ కూడా 1100 పోస్టులను మాత్రమే విడుదల చేస్తాం అని ప్రకటించడం .రాష్ట్రంలో ఉన్నటువంటి 20000 పోలీస్ కానిస్టేబుల్ ఖాళీలు కాకుండా కేవలం 1100 మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెబుతూ అదేవిధంగా పదకొండు వేల పోస్టులు పైగా ఆర్థిక శాఖ అనుమతి తీసుకున్నట్లు చెబుతూ కానీ 1100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేస్తామనేది చాలా సిగ్గుచేటు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి మెగా పోలీసు రిక్రూట్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో యువత నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చెపడతా మని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ మరియు డివైఎఫ్ఐ నాయకులు రంగా కానిస్టేబుల్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఎదుగుదల.



**నందవరం, సెప్టెంబరు 10(ప్రజా జ్యోతి):** పోషకాహారంతోనే చిన్నారుల శారీరక, మానసిక సంపూర్ణ ఎదుగుదల సాధ్యమని అంగన్వాడీ సూపర్వైజర్ గుణశేఖరమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా ముగతి గ్రామంలో 2, 7వ అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు సమతుల్య ఆహారం, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు, గ్రామస్తులతో పోషణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ సౌభాగ్యమ్మ, కుమిదినిదేవి, ఎమ్మెలేమ్మ, హరిత సరస్వతి, మేస్థారమ్మ, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలకు పోడూరులో నేడు సమన్వయ సమావేశం.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** పోడూరు మండలం లోని వివిధ గ్రామాలలో గణేష్ ఉత్సవాలు జరిపే ఉత్సవ కమిటీ సభ్యులు ఈ నెల 11న శుక్రవారం ఉదయం పదిన్నరకు పోడూరులో తహసీల్దారు కార్యాలయం నందు జరుగు సమన్వయ సమావేశంనకు హాజరు కావలసిందిగా తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. ఈ నెల 14 వ తేదీ సోమవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పోడూరు మండలం లోని వివిధ గ్రామాలలో పందిళ్ళు వేసి గణేశుని ప్రతిమలు ప్రతిష్టించి లౌడ్ స్పీకర్లు పెట్టి ఉత్సవాలు జరుపుకోవడానికి, గణేష్ నిమజ్జనానికి జరిపే ఊరేగింపులకు ఆయా ఉత్సవ కమిటీలు ముందుగానే పోలీసు వారి నుండి అనుమతులు పొందాలని తహసీల్దార్ సూచించారు. గణేష్ ఉత్సవాలు జరిపే కమిటీలు లౌడ్ స్పీకర్ల వలన శబ్ద కాలుష్యం లేకుండా నిర్వహించాలని తహసీల్దార్ కోరారు. గణేష నిమజ్జనం రోజున ఊరేగింపులలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుని జరపవలసిందిగా ఉత్సవ కమిటీలను తహసీల్దార్ మౌలానా పాజిల్ కోరారు.

## గుమ్మనూరు మరియు పూల కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా గుమ్మనూరు ఈషన్ మరియు గుమ్మనూరు విద్యా పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు మరియు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ తనయుడు చిరంజీవి ఈశాన్ సాయి మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె మరియు పూల నాగరాజు కోడలు విద్యా పుట్టినరోజు సందర్భంగా గుమ్మనూరు మరియు పూల వారి కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఫ్యామిలీ మరియు పూల వారి ఫ్యామిలీ చిరంజీవి ఈషన్ సాయికి మరియు విద్యా కి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూల నాగరాజు కుటుంబ సభ్యులు మరియు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన... చెన్న బసప్ప మరియు ఎచ్.కొట్రేష్ గౌడ్



**కౌతాళం,సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** నిన్నటి రోజున మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విద్య మరియు ఐటీ శాఖా మాత్యులు నారా లోకేష్ ని కలిసి టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు కార్యకర్తలకు పార్టీలో జరుగుతున్న అన్యాయాలను మరియు పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే పార్టీ పదవులు,మరియు ప్రభుత్వ పదవులు కట్టబెడుతున్న విషయాలు మరియు దీని ప్రభావం రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీకి జరిగే నష్టం గురించి నారా లోకేష్ కి వివరించిన టీడీపీ మాజీ కర్నూలు జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మరియు మంత్రాలయం నియోజకవర్గం క్లస్టర్ 2 ఇంచార్జీ ఎచ్.కొట్రేష్ గౌడ్ తదితరులు కలిశారు.

## మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేసిన చవాకుల చారిటబుల్ ట్రస్ట్.




**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** ఈ నెల 11న వినాయక చవితి సందర్భంగా గురువారం పాలకొల్లు రైల్వే గేట్ వద్ద స్థానిక చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చవాకుల సూర్య నరేష్ బాబు మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు పుస్తకాలు, కార్తీక మాసంలో పంచారామ క్షేత్రానికి వచ్చే భక్తులకు అల్పాహారం, మెడికల్ క్యాంపులు, వేసవికాలంలో చలివేంద్రాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితికి భక్తులకు మట్టి గణపతి విగ్రహాలని అందచేయ్యటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ చవాకుల సూర్యనరేష్ బాబు, వంగ నరసింహారావు నారిన ప్రతాప్ రామనాయుడు సలాది సత్యనారాయణ మండల రజనీ ధోని సత్యనారాయణ దాసరి లక్ష్మీనారాయణ మండెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఉరుకుంద ఈరన్న స్వామి నిత్య అన్నదానం కొరకు విరాళం అందజేత



**కౌతాళం సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** గురువారం రోజున అనంతపురం వాస్తవ్యులైన శ్రీమతి కె.తులసి దేవి శ్రీ స్వామివారి నిత్య అన్నదానం కార్యక్రమం కొరకు 1,00,000/-(ఒక లక్ష రూపాయలు) రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు.వారికి దేవస్థానం వారు శ్రీ స్వామి వారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు మరియు బాండ్ పేపర్ ఇచ్చి ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు జె శివకుమార్ స్వామి మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## అభివృద్ధి లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం

జీఎస్డీపీ వృద్ధి, తాగునీరు, గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి




**బాపట్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతి సచివాలయంలో గురువారం ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సదస్సులో పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ్ పాల్గొన్నారు.జిల్లాల అభివృద్ధిలో జీఎస్డీపీ వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించాలని సీఎం సూచించారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు వ్యవసాయం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు లేదా ఇంటి స్థలం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని, రెవెన్యూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అధికారులు సమీక్షలకే పరిమితం కాకుండా ఫలితాల సాధనపై దృష్టి పెట్టాలని సీఎం స్పష్టం చేశారు. వన్ స్టేట్,వన్ మిషన్,వన్ ఎయిమ్ లక్ష్యంతో పనిచేసి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణపై తల్లులకు అవగాహన.



**పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** మండలంలోని పండితవిల్లూరు అంగన్వాడీ కేంద్రంలో సీపీడీఓ యమ్ ఉమ ఆదేశాల మేరకు గురువారం తల్లులకు పోషణ పై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులకు ఆహార వైవిధ్యం పై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ తీసుకోరాదని షుగర్ తగ్గించాలని సాల్ట్ తగు మోతాదులో తీసుకోవాలని పిల్లలకి కురుకు రైస్ పెట్టరాదని సూపర్వైజర్ ఎండి హసీనా వివరించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్త భాగ్యలక్ష్మి సహాయకురాలు మంగ, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం ఎస్సీలకు కేటాయించాలి




**గుంతకల్లు సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల లో గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం ఎస్సీ షెడ్యూల్డ్ కులం వారికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాలు, సంచార జాతుల సంఘం, పౌర హక్కుల సంఘం, మాల మహానాడు, కెవిపిఎస్ సంఘం, అఖిల భారత రైతు కూలి సంఘం, సావిత్రి బాయ్ పూలే సంఘం, మాదిగ మహిళా సంఘం నాయకులందరూ ముక్తకంఠంతో , ఎస్సీ సామాజిక వర్గానికే కేటాయించాలని, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్లు డివిజన్ అధ్యక్షులు ఎం మహేంద్ర మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అణగారిన వర్గాలు ఆయన ఎస్సీ షెడ్యూల్డ్ కులం వారికి గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించాలి. అంటూ కచ్చితంగా 48 వార్డులు రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ పద్ధతిన, ఎలాంటి అవకతవకలు లేకుండా రోస్టర్ పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఎస్సీల కు మున్సిపల్ చైర్మన్ స్థానం వచ్చిందే గాని, మరీ ఇంతవరకు రిజర్వేషన్ రోస్టర్ ను, కేటాయించనే లేదు. ప్రభుత్వాలు మారినా ఎస్సీ ఎస్టీ బ్రతుకులు మారలేదు ఎస్సీ ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించలేదు కావున1, గుంతకల్ మున్సిపాలిటీ చైర్మన్ స్థానం షెడ్యూల్డ్ కులము(ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించాలి.2. పెంచిన మున్సిపాలిటీ వార్డులు 48 అయితే పెంచిన వాటిలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వుడు స్థానాలు కూడా కేటాయిం చాలి. కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ ను పరిశీలించి న్యాయం చేయాలని ప్రజాసంఘాల తరఫున డిమాండ్ చేయడమై నది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ, ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు ఎం.మహేంద్ర, కటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గిలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, మాదిగ మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు విజయ జ్యోతి, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వి ఆదినారాయణ , సావిత్రి బాయి పూలే సంఘం అధ్యక్షురాలు తోక భారతి, ఎమ్మార్పీఎస్ టౌన్ సెక్రెటరీ కాజీపురం రాంబాబు ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి పోగు వీరేష్, ఎస్సీ సెల్ నాయకులు అశోక్ మాదిగ, మల్లికార్జున మాదిగ, మోహన్ మాదిగ, సతీష్ మాదిగ, రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల మండల నాయకులు , ఎర్రిస్వామి మాదిగ, లాలెప్ప మాదిగ, వై టీ చెరువు ఆనంద్, యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం నెంబర్ ఆంథోనీ, కెవిపిఎస్ టౌన్ నాయకులు మద్దిలేటి రాము నాయక్, కంబయ్య, డేగులపాడు రామాంజనే యులు, మస్తాన్, హనుమేష్, కృష్ణ, చెన్నయ్య నరసప్ప, క్రిష్టప్ప రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసం కోన రఘుపతి రైతు భరోసా పాదయాత్ర

### భవనారాయణ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అండగా నిలిచేందుకు బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నేతృత్వంలో రైతు భరోసా పాదయాత్ర చేపట్టారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి కష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పాదయాత్ర కొనసాగింది.బాపట్ల రథం బజార్‌లోని భవనారాయణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం పాదయాత్ర మార్గంలో ఉన్న చర్చిలు, మసీదులను సందర్శించి ప్రార్థనలు నిర్వహించారు. రైతులకు మంచి జరగాలని, పంటలకు అనుకూల పరిస్థితులు రావాలని ప్రార్థిస్తూ పాదయాత్ర సాగించారు. వర్షాభావంతో పంటల సాగు, సాగు నీటి విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోన రఘుపతి తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రెగ్యులర్ అధికారి విధుల్లో చేరినా సీటు వదలని ఇన్చార్జి.

**విధులు అప్పగించకుండా ఇతర చోటికి బదిలీపై వెళ్లకుండా ఎంపీడీవో కార్యాలయంలో తిష్ట వేసిన ఇన్చార్జి అధికారి.**



**నంద్యాల( శిరివెళ్ల)సెప్టెంబర్ =10 ప్రజాజ్యోతి** శిరివెళ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో సూపరింటెంట్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిని రెగ్యులర్ అధికారి విధుల్లో చేరినప్పటికీ సిరివెళ్లలోని తిష్ట వేయడం చర్చనీయాంశంగా మారింది. రెగ్యులర్ అధికారి విధుల్లో చేరితే ఇన్చార్జి అధికారి బాధ్యతలు అప్పగిం చాల్సి ఉన్నది అయితే ఇంతవరకు ఎటువంటి బాధ్యతలు అప్పగించకుండా చెక్కు బుక్కులు ఇతర వర్కులు తనే చూసుకుంటూ ఉండడం పట్ల పలువురు ఉద్యోగులు ముక్కున వేలేసుకుంటున్నారు ఒక్క పోస్టుకు ఇద్దరు అధికారులు విధులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కార్యాలయానికి వచ్చే కొందరు అధికారులు సిబ్బంది ప్రజలు ఎవరు సూపరింటెంట్ అంటూ వాకాపు చేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది అభిప్రాయపడుతున్నారు. రెగ్యులర్ వచ్చిన సీటు వదలని ఇన్చార్జి వైఖరిపై కలువిధాలుగా చర్చించుకోవడం గన్నార్కం.

## ఒనుకొండ గ్రామములో మండల జనసేన బృందం పర్యటన



**గ్రామ సమస్యలపై డిప్యూటీ సీ.ఎం దృష్టికి . జనసేన అధ్యక్షుడు వెల్లడి.**

**అనంతగిరి మండలం సెప్టెంబర్ 10. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.లంగుపర్తి పంచాయతీ మారుమూలఒనుకొండ గ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గిరిజన బిడ్డ. జననాయకుడు చిట్టం మురళి అధ్యక్షతన మండల పార్టీ బృందం గురువారం నాడు పర్యటించింది. గ్రామములో ప్రతి గడపగడపకు వెళ్లి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య.రహదారి సౌకర్యం లేదని వర్షాకాలంలో రాకపోకలకు ఆటంకంగా ఉన్న గడ్డపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని. ప్రధాన సమస్యలను ప్రజలు అధ్యక్షుడు తెలిపారు. తాగునీటి సమస్యపై చిట్టం మురళి వెంటనే స్పందించి, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈతో ఫోన్లో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రహదారి. బ్రిడ్జి నిర్మాణాలకు సంబంధించి గ్రామస్తుల సమస్యలను అధికారులతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో నాయకులు పాంగి లక్ష్మణ్, సాగర మధు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్షణిక ఆవేశంతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వర ఐటీఐలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





**ఆముదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్:** క్షణిక ఆవేశానికి లోనై విలువైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవద్దని, సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా వాటిని అధిగమించి ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆముదాలవలస రోటరీ క్లబ్ టౌన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐటీఐ కరస్పాండెంట్ కూన బానోజీరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు, ప్రముఖులు, సైకాలజిస్టులు పాల్గొని విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యం, జీవితంపై సానుకూల దృక్పథం తదితర అంశాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్, రోటేరియన్ గూడూరు సూర్యారావు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు క్షణిక ఆవేశం, ఒత్తిడి, వైఫల్యాలు, చెడు అలవాట్ల కారణంగా తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు, కుటుంబానికి, సమాజానికి అండగా నిలవాల్సిన యువత సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఏదో ఒక పరిష్కారం ఉంటుందని, సరైన సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు లేదా నిపుణుల సహాయం తీసుకుంటే ఎన్నో సమస్యలను అధిగమించవచ్చన్నారు. అనంతరం పూర్వ రోటరీ కార్యదర్శి జలుమూరు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వెంకటేశ్వర ఐటీఐ ఆముదాలవలసలోనే కాకుండా శ్రీకాకుళం జిల్లాలో అత్యున్నత విలువలతో కూడిన విద్య, శిక్షణను అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందన్నారు.ఈ ఘనతకు కరస్పాండెంట్ కూన బానోజీరావు కృషి ఎంతో ఉందన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల బారిన పడకుండా, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, సాంకేతిక శిక్షణను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాబూలాల్ పొద్దర్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్, జాతీయ సేవా పథకం అధ్యక్షుడు జలుమూరు రవిబాబు, కాగితాపల్లి సంజీవరావు, బుడుమూరు సూర్యారావు, సీహెచ్ఎస్ నగేష్, రామాచారి తదితరులు పాల్గొని ప్రసంగించారు.అనంతరం ఆముదాలవలస రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఐటీఐ కరస్పాండెంట్ కూన బానోజీరావు అభినందించారు. సమాజ సేవలో రోటరీ సభ్యులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వారిని ఘనంగా సన్మానించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 200 మంది ఐటీఐ విద్యార్థులు పాల్గొన్నారు

## వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోండి

**మున్సిపల్ కమిషనర్‌కు డీవైఎఫ్ఐ వినతి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డీవైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్ మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వార్డుల్లో గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు ప్రజలు, చిన్నారులపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని తెలిపారు. సెప్టెంబర్ 9న మున్సిపల్ కార్యాలయం వద్ద ఆడుకుంటున్న చిన్నారిపై కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజలు రేబిస్ బారిన పడకుండా వీధి కుక్కల నియంత్రణకు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించ కపోతే ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కూరగాయ విత్తనాల పంపిణీకి కంబాల శ్రీనివాసరావు చేయూత



**గోకవరం, (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 10:** రసాయన ఎరువుల వాడకం లేకుండా, సేంద్రియ పద్ధతిలో ఇంటింటా కూరగాయలు పండించే ప్రోత్సాహకంలో భాగంగా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం విత్తనాలు కొనుగోలు చేసే నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని కోరుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును కలిశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, ప్రజలు ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవడానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ నెల 20న చేపట్టనున్న విత్తనాల పంపిణీ కార్యాచరణకు అవసరమైన సాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆయన స్పందన పట్ల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, దాసరి ధర్మరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృపావతి, లగుడు దేవి, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో అక్రమంగా తరలిస్తున్న 12 ఎద్దులు స్వాధీనం నలుగురు అరెస్ట్





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** జాతీయ రహదారి 16 గుండా అక్రమంగా, పశువులకు హింస కలిగించేలా తరలిస్తున్న 12 ఎద్దులను గొల్లప్రోలు పోలీసులు గురువారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. ఈ రవాణాకు ఉపయోగిస్తున్న నాలుగు బొలెరో వాహనాలను సీజ్ చేసి, నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్. రామకృష్ణకు అందిన సమాచారం మేరకు.. గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై కొత్త వజ్రకూటం గ్రామ సమీపంలోని వజ్రకూటం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఉదయం 6.30 గంటల సమయంలో కత్తిపూడి వైపు నుండి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న నాలుగు బొలెరో వాహనాలను అనుమానాస్పదంగా గుర్తించి ఆపారు. ఆ వాహనాలను తనిఖీ చేయగా, ఒక్కో వాహనంలో మూడు ఎద్దుల చొప్పున మొత్తం 12 ఎద్దులను నిబంధనలకు విరుద్ధంగా, వాటికి తీవ్ర బాధ, వేదన కలిగేలా అసౌకర్యంగా ఉంచి తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో విజయనగరం జిల్లా అలమండ గ్రామానికి చెందిన ఇప్పిలి సురేష్ (30), పైలా వాసు (26), గవర ప్రసాద్ (35)లతో పాటు శ్రీకాకుళం గుజరాతీపేటకు చెందిన ఉన్నకుల శ్రీను (40) ఉన్నారు. వీరిని విచారించగా, ఈ పశువులను విజయనగరం జిల్లా అలమండ గ్రామం నుండి కృష్ణా జిల్లా కోసూరు గ్రామానికి అక్రమంగా తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు 4 బొలెరో వాహనాలతో పాటు 12 ఎద్దులను స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రక్షించిన పశువులను సంరక్షణ నిమిత్తం స్థానిక గోశాలకు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# విద్యా సేవతో.. జనసేవతో.. ముందుకు కడారి తమ్మయ్య నాయుడు!

**జనసేన భావజాలంతో ప్రజా సమస్యలపై స్పందన.. మాధురి విద్యాలయం ద్వారా విద్యా రంగంలో ప్రత్యేక ముద్ర**

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా మాధురి విద్యాలయం ప్రస్థానం.. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా కడారి తమ్మయ్య నాయుడు**










**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ప్రజా సేవ అంటే పదవుల కోసం పరితపించడం కాదు.. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడమే నిజమైన సేవ. విద్యా రంగంలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూనే.. రాజకీయ రంగంలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్న వ్యక్తిగా జనసేన పార్టీ నాయకుడు, మాధురి విద్యాలయం మేనేజింగ్ డైరెక్టర్ కడారి తమ్మయ్య నాయుడు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఒకవైపు.. ప్రజల సమస్యలపై స్పందించే బాధ్యత మరోవైపు.. ఈ రెండు రంగాల్లోనూ సమన్వయంతో ముందుకు సాగుతూ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలైన ప్రజా ప్రయోజనం, సామాజిక బాధ్యత, యువతకు అవకాశాలు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. జనసేన పార్టీ నాయకుడిగా కడారి తమ్మయ్య నాయుడు స్థానికంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైన సందర్భాల్లో ప్రజలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలనే ఆలోచనతో రాజకీయ కార్యకలాపాలను కొనసాగిస్తూ.. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నారని జనసేన నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు. యువతను రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొంటున్నారు. రాజకీయాల్లో పదవికంటే ప్రజలతో ఉండే అనుబంధమే ముఖ్యమనే భావనతో ముందుకు సాగుతున్న తమ్మయ్య నాయుడు.. అందుబాటులో ఉండే నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

### విద్యా రంగంలో మాధురి విద్యాలయం ప్రత్యేక ముద్ర!

రాజకీయ, సామాజిక రంగాల్లో తన కార్యకలాపాలతో పాటు విద్యా రంగంలోనూ కడారి తమ్మయ్య నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న మాధురి విద్యాలయం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని విద్యా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా.. క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, క్రీడా స్ఫూర్తి వంటి అంశాలను పెంపొందించేలా విద్యా వాతావరణాన్ని తీర్చిదిద్దేందుకు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానాల్లో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటూ.. విద్యార్థులకు ఆధునిక బోధనా పద్ధతులతో పాటు అవసరమైన మార్గనిర్దేశం అందించేలా చర్యలు చేపడుతోంది. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారి ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించడం పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని.. దానిని వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులు, యాజమాన్యంపై ఉంటుందనే దృక్పథంతో మాధురి విద్యాలయం ముందుకు సాగుతోంది. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వం, వ్యాసరచన, సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం జరుగుతోంది. విశాలమైన ప్లేగ్రౌండ్ విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఉపయోగపడేలా అందుబాటులో ఉంది. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సు రవాణా సదుపాయం కల్పించడం ద్వారా తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది.

### క్రమశిక్షణకు పెద్దపీట.. విలువలతో కూడిన విద్య

విద్యార్థులకు మంచి మార్కులతో పాటు మంచి వ్యక్తిత్వం కూడా అవసరమనే ఆలోచనతో మాధురి విద్యాలయంలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సమయపాలన, బాధ్యత, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యత వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేస్తున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నా.. సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలన్నదే యాజమాన్యం లక్ష్యంగా కనిపిస్తోంది. మాధురి విద్యాలయం ప్రగతిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా నిలుస్తోంది. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని అర్థం చేసుకుని.. వారికి అనుగుణంగా బోధన అందించడం, సందేహాలను నివృత్తి చేయడం, అవసరమైనప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపించడం వంటి విధానాలను పాఠశాల అనుసరిస్తోంది. ఉపాధ్యాయులు--విద్యార్థులు--తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉండేలా యాజమాన్యం ప్రోత్సహించడం వల్ల విద్యార్థుల అభ్యాస ప్రక్రియ మరింత సమర్థవంతంగా కొనసాగుతోందని పాఠశాల వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు జనసేన పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ.. మరోవైపు విద్యా రంగంలో మాధురి విద్యాలయం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడం కడారి తమ్మయ్య నాయుడు సేవా ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. యువతకు మంచి విద్య అందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ వేదికగా జనసేనను ఉపయోగించుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ప్రజలతో మమేకమై పని చేయడం, యువతను ప్రోత్సహించడం, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, సామాజిక బాధ్యతతో కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాలపై కడారి తమ్మయ్య నాయుడు దృష్టి సారిస్తున్నారని జనసేన శ్రేణులు చెబుతున్నాయి. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే విద్యా రంగం.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే రాజకీయ రంగం.. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తమ్మయ్య నాయుడు ప్రస్థానం స్థానికంగా చర్చనీయాంశంగా మారుతోంది. విద్యార్థుల భవిష్యత్తుకు మాధురి విద్యాలయం.. ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన.. ఈ రెండు వేదికల ద్వారా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న కడారి తమ్మయ్య నాయుడు మరింత విస్తృతంగా ప్రజా సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.

# జిల్లా స్థాయిలో 'మాధురి' విద్యార్థుల విజయఢంకా!

**కలరింగ్ పోటీల్లో బల్లంకి హర్షినికి ప్రథమ బహుమతి.. మరో ఐదుగురికి కన్సోలేషన్ ప్రైజులు**

**సృజనాత్మక ప్రతిభకు పట్టం కట్టిన మాధురి విద్యాలయం.. ఇస్కాన్ ప్రశంసాపత్రంతో మరో అరుదైన గౌరవం**







**గొల్లప్రోలు, (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు విద్యా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న 'మాధురి విద్యాలయం' విద్యార్థులు మరోసారి తమ ప్రతిభా పాటవాలతో సత్తా చాటారు. చదువుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీస్తూ వారికి సరైన ప్రోత్సాహం అందిస్తున్న మాధురి విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయి కలరింగ్ పోటీల్లో విజయకేతనం ఎగురవేశారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని (13-08-2026)న కాకినాడ ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కలరింగ్ కాంపిటీషన్‌లో గొల్లప్రోలు మాధురి విద్యాలయానికి చెందిన 3వ తరగతి విద్యార్థిని బల్లంకి హర్షిని అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో హర్షిని తన సృజనాత్మక ఆలోచన, రంగుల సమన్వయం, చిత్రలేఖన నైపుణ్యంతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. భారీ పోటీలో జిల్లాలోనే మొదటి స్థానాన్ని సాధించడం ద్వారా మాధురి విద్యాలయ ప్రతిభను మరోసారి జిల్లా స్థాయిలో చాటిచెప్పింది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన బల్లంకి హర్షినిని మాధురి విద్యాసంస్థల డైరెక్టర్ కుమారి కడారి అంజలి, ప్రిన్సిపాల్ పద్మావతి పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా డైరెక్టర్ కడారి అంజలి మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక పరిజ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడమే మాధురి విద్యాలయం లక్ష్యమన్నారు. హర్షిని సాధించిన జిల్లా స్థాయి విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు, గొల్లప్రోలు ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి. పద్మావతి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే హర్షిని చూపించిన ప్రతిభ అభినందనీయమన్నారు. విద్యార్థులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీయడంలో మాధురి విద్యాలయం ముందుంటుందని తెలిపారు.

### ఒక్క హర్షినే కాదు.. మరో ఐదుగురి ప్రతిభకు గుర్తింపు


మాధురి విద్యాలయానికి ఈ విజయం ఒక్క విద్యార్థితోనే పరిమితం కాలేదు. అదే పోటీల్లో మరో ఐదుగురు మాధురి విద్యాలయ విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. ఒకే పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి వేదికపై తమ ప్రతిభను చాటడం మాధురి విద్యాలయం అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ, యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను తీర్చిదిద్దడంలో మాధురి విద్యాలయం చేస్తున్న కృషిని గుర్తించిన ఇస్కాన్ ప్రతినిధులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ వివిధ రంగాల్లో వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల కృషికి ఈ గుర్తింపు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. 'చదువులోనే కాదు.. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం' అన్న దృక్పథంతో మాధురి విద్యాలయం ముందుకు సాగుతోందని ఈ విజయం మరోసారి నిరూపించింది. పాఠ్యాంశాలతో పాటు చిత్రలేఖనం, సృజనాత్మకత, కళలు, క్రీడలు తదితర రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేస్తున్న విద్యాసంస్థగా మాధురి విద్యాలయం ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. మాధురి విద్యాలయ విద్యార్థుల వరుస విజయాలపై తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ కడారి అంజలి, ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. హర్షిని సహా బహుమతులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


# రిజిస్టర్ లేకుండా మ్యూటేషన్ ఎలా చేశారు తాసిల్దార్

## తప్పు అని తెలిసినా ఆన్ లైన్ పెండింగ్ పెట్టని తహసిల్దార్ : బాధితుల రోదన.

**నంద్యాల (శిరివెళ్ల)సెప్టెంబర్=10 ప్రజాజ్యోతి** జీవితంలో కష్టపడుతూ రూపాయికి రూపాయి కూడా పెట్టుకుని సంపాదించుకున్న ఆస్తులను కొందరు అధికారుల అవినీతి అన్యాయం కారణంగా అన్యాక్రాంతమైపోతున్నట్లు కొన్ని సంఘటనలు స్పష్టం అవుతున్నాయి. శిరివెళ్ల మండలం గంగవరం గ్రామంలో భర్తను కోల్పోయిన ఒక వృద్ధురాలు జీవిత చరమాంకంలో వారసులకు న్యాయబద్ధంగా జీవన కథనంతరం ఆస్తులు చెందేలా రాసి ఇవ్వాలనుకుంటున్న సందర్భంలో కొందరు చూపిన డబ్బు మూటల కారణంగా ఆస్తులను ఎటువంటి ఎవిడెన్స్ లేకుండా గంగవరం గ్రామంలో మ్యూ టే షన్ చేసిన సంఘటన శిరివెళ్ల మండల వ్యాప్తంగా సంచలనంగా మారింది.పోషించడానికి ఎవరు లేక ఉన్న ఆస్తితోనైనా జీవనం గడుపుదామని అనుకున్న ఓ వృద్ధురాలికి సిరివెళ్ల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక ముఖ్య అధికారి మరియు గ్రామ రెవెన్యూ అధికారి పై బహిరంగంగా అవినీతి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. డబ్బు మూటల కోసం కక్కుర్తి పడి ఆశపడి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టర్ దస్తావేజులు లేకున్నా ఆన్లైన్ చేసినట్టు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి..తనకు తన సంతానానికి న్యాయబద్ధంగా దక్కాల్సిన ఆస్తి దొడ్డిదారిన ఒకరే రెవెన్యూ అధికారుల లబ్ధి పొందడం తీవ్ర అన్యాయానికి చిత్రహింసలకు గురి అవుతూ అర్ధాకలితో వీధిన పడినట్లు బాధిత మహిళ గంగమ్మ కన్నీరు మున్నీరుగా విలపించారు.

జీవితాంతం తోడునీడగా కలసి మెలిసి జీవించిన భర్త దూరం కావడం ఒక ఎత్తు అయితే ఇద్దరు రెవెన్యూ అధికారులు చేసిన నిర్వాకం వల్ల ఆ వృద్ధురాలికి పెను శాపంగా మారిందని గ్రామంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రికార్డులు సంవత్సరాల తరబడి ఉన్నప్పటికీ చట్టం అంటూ రూల్స్ మాట్లాడే అధికారులు రిజిస్టర్ దస్తావేజులు లేకుండా వీలునామా లేకుండా కనీసం ఖరారు కూడా లేకుండానే ఎలా మ్యూటేషన్ చేశారని ప్రశ్నిస్తున్నారు. తనకు జరిగిన అన్యాయంపై గంగమ్మ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి మొరపెట్టుకున్నప్పటికీ సిరివెళ్ల తహసిల్దార్ ఎందుకు పొలాన్ని ఆన్ లైన్ లో పెండింగ్ పెట్టలేదని అంటున్నారు.. భర్త మృతి చెందిన తరువాత భర్త యొక్క ఆస్తిలో హక్కు అనుభవం ఉండాల్సిన గంగమ్మ అను వృద్ధురాలికి ఎమ్మార్వో ఆఫీస్ లోని ఒక ముఖ్య రెవెన్యూ అధికారి మరియు గ్రామ రెవెన్యూ అధికారుల కారణంగా జీవితంలో దగా పడిందని బహిరంగంగా తెలియజేస్తున్నారు. భర్త ఆస్తిని భార్యకు చెందకుండా ఎటువంటి క్రయవిక్రయాల ఖరారు నామాలు లేకుండానే నేరుగా కొడుకు పేరుతో ఆన్లైన్ చేసి రీ సర్వేలో సైతం ఎల్పీ నెంబర్లు కేటాయించారని వృద్ధురాలు ఉడత గంగమ్మ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఉడత గంగమ్మ యొక్క భర్త మరణించిన తర్వాత సొంత కుమారుడు తీవ్రంగా హింసిస్తూ, కొట్టి, తన్ని ఇంటి నుండి బయటకు పంపించినట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ వారికి నంద్యాల జిల్లా ఎస్పీ గారికి ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. గంగమ్మ పేరు మీద ఆస్తిని ఆన్లైన్ చేయకుండా కొడుకు పేరుమీద ఆన్‌లైన్‌లో రెవెన్యూ అధికారులు కన్నీరు మున్నీరుగా విలపించారు.. సంబంధిత అధికారులతో కుమ్మక్కై ఎల్పీ నంబర్లను అక్రమంగా విడగొట్టి అందులోని సుమారు రెండు ఎకరాల భూమిని బూరి రవికుమార్ అనే వ్యక్తికి విక్రయించారణి స్పష్టం చేశారు. ప్రస్తుతం గంగమ్మ సొంతంగా కొనుగోలు చేసిన ఇంటిలో కూడా కుమారుడు అక్రమంగా ఉంటున్నట్లు తెలిపారు. కావున ఆ ఇంటిని ఖాళీ చేయించి





గంగమ్మకు లీగల్ గా చెందాల్సిన ఆస్తులు ఆమె పేరు మీద ఆన్లైన్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు . గంగమ్మ విన్నపాన్ని సిరివెళ్ల తహసిల్దార్ ఆలకించి న్యాయం చేస్తారా లేక అడ్డదారుల్లో ఆన్లైన్ చేసిన వారికి వత్తాసు పలుకుతారా అని వేచి చూడాల్సి ఉన్నదని అంటున్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా పిన్నింటి వెంకట భానోజీ నాయుడు

- బాధిత కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత
- కొత్త ఇల్లు మంజూరుకు కృషి చేస్తానని హామీ



**రణస్థలం ,ప్రజాజ్యోతి న్యూస్:** ఇటీవల అగ్నిప్రమాదంలో ఇల్లు, నగదు, బంగారం కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబానికి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు (సర్పంచుల సంఘం) పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అండగా నిలిచారు. ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ పరిధిలోని బండిపాలెంలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, బియ్యం ప్యాకెట్లతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావుతో మాట్లాడి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే అగ్నిప్రమాదంలో కాలిపోయిన నగదు, బంగారం విషయంపై కూడా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అగ్నిప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన తమ కుటుంబాన్ని పరామర్శించి, ఆపన్నహస్తం అందించిన పిన్నింటి వెంకట భానోజీ నాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రమణ, కర్మిజి అప్పలనాయుడు, గొర్లె హరి, గోవింద, సత్యారావు, శంకర్రావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్యే శరణ్యం కాదు.. జీవితం ఎంతో ఉంది... డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని..

విద్యార్థినులచే పోస్టర్లను ప్రదర్శిస్తున్న డిసిపిఓ ....
విద్యార్థులచే ప్రతిజ్ఞ చేస్తున్న డిసిపిఓ, ఐసిడిఎస్ అధికారులు .....



**చాగలమర్రి , సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మానవ జీవితాన్ని బ్రతికి సాధించాలి తప్ప ఆత్మహత్య శరణ్యం కాదని, జీవితం ఎంతో ఉందని అర్థాంతరంగా జీవితం ముగిసిపోకుండా జయించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి ( డిసిపిఓ ) స్వప్న ప్రియదర్శిని అన్నారు. గురువారం చాగలమర్రిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిపిఓ హాజరయ్యారు. ఈమెతో పాటు మానసిక కౌన్సిలర్ డాక్టర్ వి రత్న కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికి సున్నితత్వంతో ఆలోచించకుండా, క్షణికా వేశానికి గురికాకుండా జ్ఞాన యుక్తంగా సమస్యను ఎదుర్కోవాలన్నారు. ఆశ ఉంది జీవితం ఉంది అనే నినాదంతో బాల బాలికలు వారి గళం విప్పి ధైర్యంగా మాట్లాడే విధంగా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనుటకు విద్యార్థులకు, మరి ముఖ్యంగా కిషోర బాలికలకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను సాటి విద్యార్థిని వద్ద అవహేళనగా మాట్లాడకూడదని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయునిలదే అన్నారు. కలలను సాకారం చేసుకునే విధంగా సహకరించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ జాతీయ పోషణ మాసం గురించి తెలియజేస్తూ మాంసపుకృతుల వలన కలిగే ఆరోగ్య ఫలితాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు శుభ్రత కలిగి ఉండాలని సూచించారు. అలాగే మానసిక కౌన్సిలర్ డాక్టర్ రత్న కిషోర్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా పరిపుష్టి కలిగి ఉండడం ద్వారా అత్యధిక విజయాలను సాధించవచ్చు అన్నారు. కేజీబీవీ ఎస్ ఓ స్వప్న కుమారి మాట్లాడుతూ యోగాభ్యాస వలన, ఏకాంత విద్య వలన, ఆధ్యాత్మిక చింత కలిగి ఉండడం ద్వారా మానసిక వైద్యులు చెప్పిన రీతిగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఓబులమ్మ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పోడూరు మండల కన్వీనర్ కె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధరల పెరుగుదలపై నిరసనలు చేపట్టారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందని మండిపడ్డారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించక నష్టాల్లో కూరుకుపోతుంటే, అదే పంటలు వినియోగదారుల వద్దకు చేరేసరికి అధిక ధరలకు విక్రయించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటం తో పేదలు, కార్మికులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం




టున్నారని వాపోయారు .ఖర్చులు విపరీతంగా పెరుగుట వలన కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నా రు. కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుతున్న అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెట్కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బురాబత్తుల వెంకట్రావు, ప్రజాసంఘాల నాయకులు కలిగితి మోహనరావు,సరెళ్ల పృథ్వీ, విప్పర్తి చంటి, కె వి నరసింహ రావు, శ్రీను,వెంకటేష్, జి నాగరాజు, గణేష్,టి పెద్దిరాజు, ఎన్ సార్యనారాయణ, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర ప్రసాద్ దేశద్రోహి

: మంగరాజు అమర ప్రసాద్ ను దేశ బహిష్కరణ చేయాలంటూ డిమాండ్
దళిత సంఘాలతో పోడూరులో భారీ ప్రదర్శన.. కవిటం కూడలిలో మానవహారం అమర ప్రసాద్ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి ఫ్లెక్సీ దహనం
అమర ప్రసాద్ చర్యలు తీసుకోకుంటే ఉద్యమాలు ఉధృతం చేసి ప్రాణ త్యాగానికైనా వెనుకాడబోమని హెచ్చరిక







**ప్రజాజ్యోతి, (పోడూరు), - సెప్టెంబర్ -10 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ దిశ నిర్దేశి, ప్రపంచ మేధావి, దళితుల ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమర్ ప్రసాద్ దేశద్రోహి అని, దేశ బహిష్కరణ చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకరమిల్లి మంగరాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోడూరు మండల పరిధిలో మండల కేంద్రమైన పోడూరులో గురువారం అమర్ ప్రసాద్ ను అరెస్ట్ చేయాలంటూ ధర్నా నిర్వహించి దళిత సోదరుల సమక్షంలో ఎస్సై సుధాకర్ రెడ్డికి ఫిర్యాదును అందజేశారు. తొలుత ఎంఈఓ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కు జిందాబాద్ తెలుపుతూ అమర ప్రసాద్ డాం డాం నశించాలి అంటూ అనుచిత వ్యాఖ్యలపై దేశ బహిష్కరణ అంటూ నినాదాలు చేస్తూ కవిటం కూడలి వరకు వెళ్లి మానవహారం నిర్వహించి అమర ప్రసాద్ చిత్రపటాన్ని చెప్పులతో కొట్టి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది దళిత నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మంగరాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోనే కాక ప్రపంచంలో 132 దేశాల్లో కీర్తింపబడుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పిత వ్యక్తి అని ఆయనను ఉద్దేశించి అవహేళనగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అమర ప్రసాద్ స్వార్థ ప్రయోజనాల కోసం పుస్తకం రచించి ఈ నెల18 న ఆవిష్కరిస్తున్నందుకు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 2022-23లో అమర ప్రసాద్ పై కేసు నమోదు అయింది అన్నారు. దుష్టశక్తుల సహకారంతో అంబేద్కర్‌ను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ పుస్తకం రాయడం దుర్మార్గం అభివర్ణించారు. ఈ రోజున దళిత సోదరులతో కలసి ఇలా మాట్లాడుతున్నానంటే అంబేద్కర్ భిక్ష అన్నారు. రాజ్యాంగ నిర్మాతను అవహేళనగా మాట్లాడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ ప్రకారమే దళితులైన గోవింద్, ముర్ము రాష్ట్ర పతులయ్యారని, ఎందరో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఉన్నారన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మహనీయులైన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినా.. ఏపీ సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ పై అవహేళనగా మాట్లాడిన చూస్తూ ఊరుకుంటారని ప్రశ్నించారు. ఈ కుట్ర పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, రిజర్వేషన్ల ద్వారా ఎమ్మెల్యే ఎంపీలుగా ఉన్న ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో అమర ప్రసాద్ దేశ ద్రోహం చట్టం కింద అరెస్టు చేసి దేశ బహిష్కరణ చేస్తూ అంబేద్కర్ కు వ్యతిరేకంగా రచించిన పుస్తక ఆవిష్కరణ నిలుపుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని మంగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండల మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు బుడితి భీమారావు, రాష్ట్ర కార్యదర్శి పోతుమూడి రామచంద్రరావు, కవిటం మాజీ సర్పంచి మాలమహానాడు మండల నాయకుడు తరపట్ల బాబురావు, అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ ల ఎస్సీ పోడూరు గ్రామ అధ్యక్షుడు కలిగితి మోహనరావు, పోడూరు, కవిటం, పండితవిల్లూరు, తూర్పు పాలెం తదితర గ్రామాల దళిత సోదరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మండల కేంద్రంలో లైబ్రరీ నిర్మాణ స్థలం మార్పుపై గ్రామస్తుల వినతి - =ణూ గారి సందర్శన



**మెలియాపుట్టి(ప్రతినిధి) పి. రవికుమార్ రెడ్డి, ప్రజాజ్యోతి: సెప్టెంబర్ 10** మెలియాపుట్టి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి అధికారులు ఎంపిక చేసిన స్థలంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈరోజు టెక్కలి ఆర్డిఓ స్థలాన్ని సందర్శించారు.పాత తహసీల్దార్ కార్యాలయం పక్కన కొత్త సచివాలయ భవన నిర్మాణం జరుగుతున్న స్థలంలోనే లైబ్రరీ నిర్మిస్తే రాబోయే రోజుల్లో సచివాలయానికి వెళ్లే ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామస్తులు ఆర్డీవో గారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రత్యామ్నాయంగా ప్రస్తుత ఎండిఓ ఆఫీస్ వెనుకవైపున ఉన్న ప్రభుత్వ స్థలాన్ని లేదా పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని లైబ్రరీ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో రాజ్‌కుమార్, సర్వేయర్, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయముని రావు, మండల యూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పరపటి యోగేశ్వరరావు రెడ్డి, గ్రామ యువకులు గాలి శంకర్, మణి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ లక్ష్యం

## – నాదెండ్ల మనోహర్‌ను కలిసిన శ్రీకాకుళం పార్లమెంటరీ కోఆర్డినేషన్, సపోర్ట్ టీమ్ సభ్యులు





**మంగళగిరి , ప్రజాజ్యోతి న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జనసేన పార్టీ శ్రేణులు కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్,శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వర రావు ,శ్రీకాకుళం పార్లమెంటరీ కోఆర్డినేషన్ టీమ్, సపోర్ట్ టీమ్ సభ్యులు పార్టీ పి. ఏ .సి సభ్యులు, నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ అనుసరించాల్సిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక, నాయకులు ,కార్యకర్తల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహాలు తదితర అంశాలపై నాదెండ్ల మనోహర్ విలువైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి అభ్యర్థిని విజయతీరాలకు చేర్చే లక్ష్యంతో పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమర్థవంతమైన సమన్వయంతో ముందుకు సాగుతూ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జనసేన పార్టీ నుంచి పోటీ చేసే ప్రతి ఒక్క అభ్యర్థి విజయమే మన లక్ష్యమని ,100 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించి, ఆ విజయాన్ని మన అధినేత, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి కానుకగా అందిద్దాం" అని పేర్కొన్నారు.ఈ విజయయాత్రలో జనసేన పార్టీ కుటుంబంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమాని భాగస్వామి కావాలని, పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టి కృషితో జనసేన పార్టీ సత్తా చాటేలా క్షేత్రస్థాయిలో బలమైన కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి





**పంట వేసిన ప్రతి రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి: జిల్లా వ్యవసాయ అధికారి**

**కంబదూరు సెప్టెంబర్:10(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ సాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మర్రిమాకులపల్లి, కదిరిదేవరపల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న వేరుశనగ, కంది పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సాల్‌రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. చంద్రాయుడు పరిశీలించారు.వర్షాధారంగా సాగు చేసిన వేరుశనగ, కంది పంటలు ప్రస్తుతం బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని అధికారులు తెలిపారు. పంటల్లో తేమను నిలుపుకునేందుకు ద్రవజీవామృతం, యూరియా ద్రావణం లేదా పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.కాలిగా ఉన్న పొలాల్లో తక్కువ నీటితో సాగయ్యే ఉలవలు, కొర్రలు, సజ్జ, జొన్న తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై దృష్టి సారించాలని అధికారులు పేర్కొన్నారు.

**పంట నమోదు తప్పనిసరి**

పంట నమోదు కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించి, నిర్ణీత గడువులోపు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు ఆధారంగానే పంటల బీమా, మద్దతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో కళ్యాణదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.పీ. ఎల్లప్ప, మండల వ్యవసాయ అధికారి మహేష్, ఏఈఓ మల్లికార్జున, రైతు సేవా కేంద్ర సిబ్బంది శ్రావణి, నిర్మలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎస్.హెచ్.జి లకు డిజిటల్ వాణిజ్య వేదిక

**– రిటైల్‌స్పార్క్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శ్రీకారం**

**– 7,100కు పైగా డిజిటల్ స్టోర్లు**

**– 71,000కు పైగా జీవనోపాధి అవకాశాలే లక్ష్యం**



**శ్రీకాకుళం, ప్రజాజ్యోతి న్యూస్ :** స్వయం సహాయక బృందాలు (ఎస్.హెచ్.జి లు), రైతులు, ఎం.ఎస్.ఎం.ఈ లు, వినియోగదారులను డిజిటల్ కామర్స్ వేదిక ద్వారా అనుసంధానించే దిశగా రిటైల్‌స్పార్క్ గ్రూప్ కీలక అడుగు వేసింది. ఈ మేరకు రిటైల్‌స్పార్క్ గ్రూప్ కామర్స్ యాప్ బ్రోచర్‌ను భారత ప్రభుత్వ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్‌రెడ్డి న్యూఢిల్లీలోని తన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 7,100కు పైగా ఎస్.హెచ్.జి డిజిటల్ స్టోర్లు, 71,000కు పైగా జీవనోపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.యువ పారిశ్రామికవేత్త శ్రుందన్ రెడ్డి స్థాపించిన సింటిల్లా అగ్రివెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన రిటైల్‌స్పార్క్.. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, రైతులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం, స్థానిక వాణిజ్యానికి డిజిటల్ అవకాశాల కల్పనపై దృష్టి సారిస్తోంది. న్యూఢిల్లీకి చెందిన ఆదిలీల ఫౌండేషన్ ఈ కార్యక్రమానికి సంక్షేమ, సామాజిక ప్రభావ భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

**పెట్టుబడి లేకుండానే డిజిటల్ స్టోర్ :**

రిటైల్‌స్పార్క్ ప్రతిపాదించిన 'జీరో ఇన్వెస్ట్‌మెంట్ మోడల్' ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. అర్హత కలిగిన ఎస్. హెచ్ .జి సభ్యులు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టకుండానే డిజిటల్ స్టోర్ భాగస్వాములుగా మారేలా ఈ నమూనాను రూపొందించారు. డిజిటల్ కామర్స్ రంగంలోకి మహిళలు సులభంగా ప్రవేశించేలా ఆర్థిక అడ్డంకులను తగ్గించడమే దీని ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.రిటైల్‌స్పార్క్ డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌తో పాటు శిక్షణ, కార్యాచరణ సహకారం, డిజిటల్ మార్కెటింగ్ వంటి సేవలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో ఎస్.హెచ్.జి సభ్యులు స్టోర్ నిర్వహణ, వినియోగదారులతో అనుసంధానం, స్థానిక స్థాయి వాణిజ్య కార్యకలాపాలపై దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

**రైతులు.. మహిళలకు కొత్త అవకాశాలు:**

ఈ డిజిటల్ కామర్స్ పర్యావరణ వ్యవస్థ ద్వారా రైతుల సమీకరణ, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, లాజిస్టిక్స్, డిజిటల్ స్టోర్ నిర్వహణ, డిజిటల్ మార్కెటింగ్, కస్టమర్ సర్వీస్, సాంకేతిక సహాయం, క్షేత్రస్థాయి అమలు తదితర రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.మహిళా నేతృత్వంలోని వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, రైతులకు మార్కెట్‌ను చేరువ చేయడం, డిజిటల్ సమ్మిళితాన్ని పెంచడం, స్థానిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడం, సుస్థిర జీవనోపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా రిటైల్‌స్పార్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థాగత, వ్యూహాత్మక భాగస్వామ్యాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు, రిటైల్‌స్పార్క్ ముఖ్య సలహాదారు డా. ఎస్. ఆదినారాయణ, రిటైల్‌స్పార్క్ సలహా మండలి ఉపాధ్యక్షురాలు బాకీ బైరీ రెడ్డి, ఆదిలీల ఫౌండేషన్ కన్వీనర్ పెంటా అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు రిటైల్‌స్పార్క్ గ్రూప్ కామర్స్ యాప్ ప్రతినిధిగా చౌదరి వరదరాజులు వ్యవహరిస్తున్నారు.

## ఆపదలో ఆటో కార్మికుడి కుటుంబానికి అండగా జేఏసీ!

**తోటి కార్మికుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత**



**ఎటపాక, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** తోటి ఆటో కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి భద్రాచలం ఆటో జేఏసీ తమ దాతృత్వాన్ని చాటుకుంది. ఎటపాక మండల పరిధిలోని చోడవరం గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు పేరాల రమేష్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని పాత మార్కెట్ గౌతమి ఆటో యూనియన్ అధ్యక్షుడు కుమ్మరపల్లి శ్రీనివాసరావు భద్రాచలం ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకరన్న దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన జేఏసీ నాయకులు, రమేష్ కర్మ కార్యక్రమాల నిమిత్తం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. గురువారం నాడు జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకరన్న చేతుల మీదుగా రమేష్ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకరన్న మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న తోటి కార్మికుల పట్ల ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కష్టాల్లో ఉన్న కార్మిక కుటుంబాలకు యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆటో జేఏసీ నాయకులు, సభ్యులు కుమ్మరపల్లి శ్రీనివాసరావు, కాకాని సురేష్, వెంకట్రావు, కొత్తపల్లి వెంకటరత్నం, పేరాల సాంబ, వాసం భాస్కర్, పేరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజల వద్దకు ఎమ్మెల్యే పితాని

**పి.పోలవరం, కవిటం గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా పర్యటన**

**కూటమి నాయకులు హాజరు కావాలంటూ విజ్ఞప్తి**



**పోడూరు,( ప్రజా జ్యోతి ), సెప్టెంబర్ 10 :** ప్రజా సమస్యల పరిష్కారానికి.. రెండేళ్ల కూటమి పాలనలో ప్రభుత్వ పథకాల లబ్ధి తెలుసుకునేందుకే ప్రజల వద్దకు ఎమ్మెల్యే పితాని కార్యక్రమం నిర్వహిస్తున్నారని టిడిపి కవిటం గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, సొసైటీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసీ ఎక్స్ అఫీషియో మెంబర్ ఊడిగ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 7.30 గంటల నుండి పి.పోలవరం, కవిటం గ్రామాలలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరటిస్తారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇరు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. టిడిపి, జనసేన, బిజెపి కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## వైద్య విద్యార్థిని వర్షిణి ప్రియకు ప్రాజెక్ట్ అధికారి ప్రశంసలు



**చింతూరు, సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి** ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంక్ సాధించి గుంటూరులోని ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన కాక వర్షిణి ప్రియను ఐటీడీఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ ఐఏఎస్ అభినందించారు. గురువారం తన కార్యాలయానికి వర్షిణి ప్రియను పిలిపించి మాట్లాడిన ఆయన, ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్య సేవలను నిరుపేదలకు మరింత చేరువ చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని వర్షిణి ప్రియ హామీ ఇచ్చారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి ఆమెను దుశ్శాలువతో సత్కరించి ప్రతిష్టాత్మక "చింతూరు సేవా సమ్మాన్" పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో రామతులసి, వర్షిణి ప్రియ తల్లిదండ్రులు కాక రాజు, పూజిత, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కణితి శేఖర్, రాష్ట్ర నాయకులు సోడే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 10.** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 88 మంది పేద కుటుంబాల బాధితులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 38,71,224/- విలువైన చెక్కులను మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కొమ్ముచిక్కాల లోని తమ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్య చికిత్సలకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం తోడుగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కూటమికి చెందిన మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం ప్రారంభం

**నెల రోజుల పాటు కూనవరం, వీఆర్‌పురం మండలాల్లో విస్తృత పోషకాహార అవగాహన కార్యక్రమాలు**





**కూనవరం, సెప్టెంబర్ 10. (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు కూనవరం ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం--2026 కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించా రు. ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి వి. మల్లిక ఆధ్వర్యంలో బీమవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యా లయంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు కూనవరం, వీఆర్‌పురం మండలాల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారిణి తెలిపారు.పోషణ మాసంలో ఆహార వైవిధ్యం--తగిన ప్రొటీన్, అంగన్వాడీ కేంద్రాల్లో తాజాగా వండిన భోజనం, సమాజ భాగస్వామ్యం--బాధ్యత, బాలల అభివృద్ధికి పోషణతో కూడిన విద్యా ప్రేరణ, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా మాతృ ఆరోగ్య పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో పోషకాహారంపై అవగాహన పెంపొందించడమే జాతీయ పోషణ మాసం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఉద్యమ ఫలితాలపై విశ్లేషణ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం




**బాపట్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ అమరావతి చేపట్టిన ఉద్యమం ఫలితంగా ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చర్చలకు ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఏపీ జేఏసీ అమరావతి బాపట్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించింది. బాపట్ల కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా చైర్మన్ సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యమ ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత, నిరంతర ఉద్యమ కార్యాచరణతోనే ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చిందన్నారు. ఈ నెల ఐదో తేదీన ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో కొన్ని సమస్యలపై సానుకూల స్పందన రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే ఉద్యోగులు ఆశిస్తున్న ఐఆర్ ప్రకటన ఇంకా వెలువడలేదని తెలిపారు. పీఆర్సీ, పెండింగ్ ఆర్థిక బకాయిలు, డీఏలు, పెన్షన్ తదితర సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.సాధించిన ఫలితాలపై విజయోత్సవాలు నిర్వహించడం కంటే మిగిలిన సమస్యల పరిష్కారంపైనే దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును పర్యవేక్షిస్తూ, అవసరమైతే భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు ప్రతి ఉద్యోగి ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్ పి. రజని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనలో మహిళా ఉద్యోగుల భాగస్వామ్యం మరింత పెరగాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సంఘటితంగా పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం. పెంచలయ్య, జిల్లా కార్యదర్శి పి. కమలాకర్, రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు కె. నెహ్రూబాబు, కో-ఆపరేటివ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మురళిమోహన్, హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. కృష్ణారావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి.వి. బ్రహ్మం, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి హాజరాబేగం, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# రాచపల్లి పీహెచ్‌సీని పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

**--అక్టోబర్ 24న రాచపల్లి పీహెచ్‌సీలో ఈ-సంజీవని ప్రాజెక్టు ప్రారంభం**
**--పీహెచ్‌సీ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా,అధికారులు**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సాయంత్రం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,పెద్దాపురం ఆర్డీవో కె కృష్ణమూర్తి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించి పరిశీలించారు.అక్టోబర్ 24న రాచపల్లి పీహెచ్‌సీ కేంద్రంగా కాకినాడ జిల్లాలో ఈ-సంజీవని ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆసుపత్రిలో చేపట్టాల్సిన ఏర్పాట్లు,మౌలిక వసతులు,వైద్య సేవలపై అధికారులు సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ గీతా సుధ,సిబ్బందితో సమావేశమై ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు,అవసరమైన మౌలిక వసతులు,ఈ-సంజీవని సేవలకు కావాల్సిన సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టు ప్రారంభానికి ముందే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పీహెచ్‌సీని సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ-సంజీవని ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య,ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ అనిత,అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె. ప్రశాంతి,ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ ఉషశ్రీ,డాక్టర్ గీతా సుధ,పెద్దిపాలెం వైద్యాధికారి డాక్టర్ యశస్వి,మాజీ అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ బుద్దరాజు గోపిరాజు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులపై ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ప్రత్యేక దృష్టి

**--కంబాలపాలెంలో మంచినీటి సమస్యకు పరిష్కారం..**
**--జె అన్నవరం పీహెచ్‌సీ పనులపై అసంతృప్తి..**
**--'మన గ్రామం--మన బాధ్యత'పై సమీక్ష**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి పనుల పురోగతి,ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) ప్రత్యేక దృష్టి సారించారు.గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి పనులను పరిశీలించారు.



**కంబాలపాలెంలో మంచినీటి సమస్యకు పరిష్కారం**

ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామ పంచాయతీ శివారు కంబాలపాలెంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు మండల ప్రజా పరిషత్ నిధులతో చేతి పంపును ఏర్పాటు చేశారు.ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా గురువారం చేతి పంపును ప్రారంభించారు.దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుజ్జి రాజు,కొప్పిశెట్టి సూరిబాబు,ఊలపల్లి శ్రీకాంత్,ఎన్డీయే శ్రేణులు,మహిళలు పాల్గొన్నారు.

**జె.అన్నవరం పీహెచ్‌సీ పనులపై అసంతృప్తి**

అనంతరం జె.అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను ఎంపీపీ బుజ్జి పరిశీలించారు.పనులు నత్తనడకన సాగుతుండటం,నిర్ణీత గడువులోగా పూర్తి కాకపోవడం,నిర్మాణంలో ఆశించిన స్థాయిలో నాణ్యత కనిపించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన పీహెచ్‌సీ భవన నిర్మాణాన్ని మరింత ఆలస్యం చేయడం సరికాదని,పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పరిశీలనలో వైద్యులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**'మన గ్రామం--మన బాధ్యత'పై సమీక్ష**

ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'మన గ్రామం--మన బాధ్యత' కార్యక్రమం సమీక్షలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తహసీల్దార్ కె కీర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం వి ఆర్ ఆర్ వర్మతో పాటు వివిధ శాఖల అధికారులతో గ్రామాల అభివృద్ధి,పారిశుధ్యం,ప్రజలకు మెరుగైన సేవలు,ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు.గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి వాటికి వేగంగా పరిష్కారం చూపడంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు,మహిళా పోలీసులు,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి: ఐద్వా




**చింతూరు సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం కారం లక్ష్మీ అధ్యక్షతన చింతూరు లో జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ. పద్మావతి మాట్లాడుతూ... పోలవరం జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వెంటనే ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సోడే రమాదేవి, నూనె అశ్విని, దారమ్మ, బుచ్చమ్మ, సీతమ్మ, స్వరూప, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో పురుషోత్తం రెడ్డి



**కౌతాళం, సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** శ్రావణమాసం చివరి గురువారం సందర్భంగా కౌతాళం మండలం ఉరుకుందలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానాన్ని హైకోర్టు అడ్వకేట్,బీజేపీ నాయకుడు, ఉరుకుంద ఈరన్న సేవా ట్రస్ట్ బోర్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి తన సతీమణితో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న పురుషోత్తం రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో పురుషోత్తం రెడ్డిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మంత్రాలయం నియోజకవర్గంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలి...


**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**



**కౌతాళం,సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రాత్రి పూట విద్యుత్ కోతలు లేకుండా చూడాలని మంత్రాల యం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మీడి యా ద్వారా విద్యుత్ అధికారులను కోరారు. ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు అధికంగా ఉండటంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా రాత్రి పూట సమయంలో కాకుండా అత్యవసరమైతే మధ్యాహ్నం సమయంలో కోతలు విధించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సోలార్ ప్రాజెక్టు పథకాలను ప్రతి ఒక్కరికీ తక్కువ పెట్టుబడితో అందించే విధంగా చూస్తే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సోలార్ ఏర్పాటు చేసుకుంటారన్నారు.

## పెన్షన్లపై ప్రజాభిప్రాయంలో బాపట్లకు మూడో స్థానం

**డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ సింగయ్య**



**బాపట్ల సెప్టెంబరు 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల అమలులో బాపట్ల జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తోంది. లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు అందించడంతో పాటు పంపిణీ ప్రక్రియలో తీసుకుంటున్న చర్యలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు నెల పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ (పీపీపీ)లో బాపట్ల జిల్లా 90 శాతం స్కోరుతో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది.పెన్షన్ల పంపిణీ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలు, పెన్షన్ ద్వారా కలుగుతున్న ప్రయోజనాలపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకును నిర్ణయించినట్లు డీఆర్‌డీఏ పీడీ సీహెచ్ సింగయ్య తెలిపారు. 92.1 శాతం స్కోరుతో ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా మొదటి స్థానంలో, 90.8 శాతంతో పల్నాడు రెండో స్థానంలో నిలవగా. బాపట్ల 90 శాతంతో మూడో స్థానాన్ని దక్కించుకుందని పేర్కొన్నారు. పెన్షన్‌దారు లకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

# నూతన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ**

**ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం**

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం సెప్టెంబర్ న్యూస్):పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, ఆధార్ సేవల నిర్వహణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా ఎంతమందికి సేవలు అందించగల సామర్థ్యం ఉంది, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు కొత్తగా ఆధార్ నమోదు చేయడం, ఆధార్‌లోని వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ప్రజలకు ఆధార్ సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఆధార్ సేవలు పొందేందుకు ప్రజలకు ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి రావడం ద్వారా తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ వెబ్‌సైట్‌ను ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆధార్ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఆధార్ సేవల కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు . గతంలో ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు పెరిగేవని, ప్రస్తుతం స్థానికంగానే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే తల్లిదండ్రులు తదితరులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారా సేవలను పొందాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యు ఐ డి ఏ ఐ రీజినల్ కార్యాలయం, హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, బీఎల్ ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ . రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం ఆధార్ సేవా కేంద్రం ఆపరేషనల్ మేనేజర్ వంశీ, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈ –డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు , టీఎస్టీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం







**భూమి కోసం సాగిన సాయుధ పోరు అజరామరం**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం : వీరనారి చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, బిసి సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల రమేష్ కొనియాడారు. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో గురువారం సంస్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన మహత్తర రైతాంగ పోరాటంలో ఎర్రజెండా అండతో ఐలమ్మ చేసిన ప్రతిఘటన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఐలమ్మ తుపాకీ పట్టి నిజాం నిరంకుశ పాలనపై గర్జించారని గుర్తుచేశారు. దొరల గడీల అహంకారాన్ని మట్టికరిపించిన ఆమె తెగువ అపూర్వమని, పాలకుల దౌర్జన్యాలను ఎదిరించిన ఐలమ్మ ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కె రత్నకుమారి, రేసు ఎల్లయ్య, బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, నల్లా శ్రీనివాస్, కైసర్, గద్దం సతీష్, రాజు, సర్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే చర్యలు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**

**లక్ష్మీదేవిపల్లిలోని కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన**



**భద్రాద్రి కొత్తగూడెం :** చుంచుపల్లిలో విజయ డెయిరీ కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున, ఆ స్థలంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు లక్ష్మీదేవిపల్లిలోని ప్రస్తుత విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఉన్న స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నందున, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో ప్రతిరోజూ జరుగుతున్న పాల సేకరణ, శీతలీకరణ ప్రక్రియ, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పనితీరు తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిధిలో సుమారు 30 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు పాల సేకరణకు అనుసంధానమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 లీటర్ల వరకు పాలు సేకరిస్తుండగా, పాల ఉత్పత్తి అధికంగా ఉండే సీజన్‌లో రోజువారీ సేకరణ సుమారు 4,000 లీటర్ల వరకు పెరుగుతుందని వివరించారు. ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాల్లో పాలను సేకరించి ఖమ్మం డెయిరీకి తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కేంద్రంలోని కూలింగ్ ట్యాంక్, స్టోరేజ్ వ్యవస్థ, కంప్రెసర్ తదితర పరికరాలను పరిశీలించారు. ప్రస్తుత భవనం, పరికరాల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అంశంపై అధికారులతో చర్చించారు. చుంచుపల్లిలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని గుర్తించి, విజయ డెయిరీ అధికారులకు సూచించినందున, కేంద్రం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రైతులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పాల సేకరణ మరియు శీతలీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాన్ని మార్చే సమయంలో పాల సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన కేంద్రం అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కూడా ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ పరిశీలనలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, విజయ డెయిరీ మేనేజర్ సౌజన్య, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## పాలకొల్లు నియోజకవర్గంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు గారు పర్యటన




**పత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి ఆదేశా ల మేరకు ఈరోజు అనగా పాలకొల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పాలకొల్లు నియోజవర్గం ఇంచార్జ్ లిగుడాల శ్రీ హరి గోపాలరావు (గోపి) అధ్యక్షతనలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమన్య కమిటీ సమావేశాల్లో పాలకొల్లు నియోజవర్గ స్థాయిలో వై.యస్.ఆర్.సి. పి ఐడీ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు లిశ్రీ ముదునూరి ప్రసాద్ రాజు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లిరాష్ట్ర అధికార ప్రతినిధి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళికృష్ణంరాజు పార్లమెంట్ ఇన్చార్జ్ లిగూడూరు ఉమాబాల రాష్ట్ర కార్యదర్శి పేరిచర్ల నరసింహబాబు గారు,వైస్సార్సీపీ జజుజ సభ్యులు శ్రీ గున్నం నాగబాబు ,జజుజ సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు ,సీనియర్ నాయకులు దత్తాత్రేయ వర్మ ,జెడ్పీటీసీ నడపన గోవిందరాజులునాయుడు ,టౌన్ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ ,పాలకొల్లు మండల అధ్యక్షులు పెనుమత్స యేసురాజు గారు ఎలమంచి మండల అధ్యక్షులు ఉత్పుల స్టాలిన్ ,పోడూరు మండల అధ్యక్షులు కొ్రపాటి వీర స్వామి స్టేట్ మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ కర్ర జయ సరిత ,స్టేట్ అంగన్వాడి విభాగ జనరల్ సెక్రెటరీ మద్ద చంద్రకళ ,రాష్ట్ర కార్యదర్శి,జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచ్,స్టేట్ జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు వైఎస్ఆర్పిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## 28 వార్డులకు 56 పోలింగ్ స్టేషన్లు




**బేతంచర్ల:సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని 28 వార్డులకు సంబంధించి 56 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను గురువారం కమిషనర్ డి.హరి ప్రసాద్ విడుదల చేశారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను నగర పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో ప్రజల పరిశీలనార్థం ఉంచినట్లు తెలిపారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే సెప్టెంబర్ 11లోగా నగర పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు.

## గణేష్ ఉత్సవ కమిటీలకు పోలీసుల దిశానిర్దేశం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని బద్వేల్ రూరల్ ఎస్సై చిరంజీవి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయడం, ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం చేయరాదన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఉత్సవాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలను క్రమశిక్షణతో, సోదరభావంతో నిర్వహించాలని ఎస్సై చిరంజీవి తెలిపారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని ఆయన కోరారు.

## బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్.. వరుస సెలవులు..!

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారుల కు సెప్టెంబర్ 11 నుంచి వరుసగా మూడునాలుగు రోజులపాటు బ్యాంకు సేవల కు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం, దానికి వరుస సెలవులు జత కలవడమే ఇందుకు కారణం. దాంతో ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలు ఉన్నవారు ముందుగానే తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.పండుగ ఆఫర్లను అన్వేషించండి వివరాల్లోకి వెళ్తే.. తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 11 శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేపట్టనుంది. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 12 రెండో శనివారం, సెప్టెంబర్ 13 ఆదివారం సాధారణ సెలవులు. ఇక సెప్టెంబర్ 14 సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. దాంతో శుక్రవారం నుంచి సోమవారం వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,